సుందరరామయ్య, అయినాపురపు

గర్వభంగము : నాలుగుంకముల నాటకము

రాజమహేంద్రవరము, 1929

Record no. 148

Sundararāmayya, Ayināpurapu

Garvabhaṅgamu : Nāluguṅkamula nāṭakamu

Rājamahēndravaramu, 1929

Record no. 148

Bibliographic Record Target

సుందరరామయ్య, అయినాపురపు
గర్వభంగము : నాలుగుంకముల నాటకము / ఇది శ్రీయుత అయినాపురపు సుందరరామయ్య గారిచే రచియింపబడినది. - రాజమహేంద్రవరము : దేశబంధు ముద్రాక్షరశాల, 1929.
87 p. ;20 cm.
Record no. 148

Sundararāmayya, Ayināpurapu
Garvabhaṅgamu : Nāluguṅkamula nāṭakamu / idi Śrīyuta Ayināpurapu Sundararāmayya gāricē raciyimpabaḍinadi. - Rājamahēndravaramu : Dēśabandhu Mudrākṣaraśāla, 1929.
87 p. ;20 cm.
Record no. 148

శ్రీరస్తు.

గర్వభంగము

నాలుగు అంకముల నాటకము

ఇది

శ్రీయుత "అయినాపురపు సుందరరామయ్య" గారిచే

రచియింపఁబడినది

దేశబంధు ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడెను.

రాజమహేంద్రవరము

1929

రిజిష్టరు

వెల రు 0—12—0

ఈ నాటకమందలి పాత్రలు

బలరామగర్వభంగము

1 ఆంజనేయులు—శ్రీరాముని బంటు

నారదుఁడు—దేవఋషి

బలరాముఁడు—శ్రీకృష్ణుని అన్న

శ్రీకృష్ణుఁడు—ద్వారవతికి రాజు

సాత్యకి—రామకృష్ణుల తమ్ముఁడు

మురహరుఁడు } దండనాయకులు
హయగ్రీవుఁడు }

2 గరుడగర్వభంగము

గరుడుఁడు—విష్ణుని వాహనము.

శ్రీకృష్ణుఁడు—

సత్యభామ—శ్రీకృష్ణుని భార్య

ఆంజనేయులు

3 సత్యాగర్వభంగము

శ్రీకృష్ణుఁడు

సత్యభామ }
రుక్మిణి } శ్రీకృష్ణుని భార్యలు
జాంబవతి }

4 ఆంజనేయగర్వభంగము

ఆంజనేయులు

శ్రీరాముఁడు—అయోధ్య రాజు

సీత—శ్రీరాముని భార్య

శ్రీరస్తు

శుభమస్తు—అవిఘ్నమస్తు.

గర్వభంగము

నాంది.

ఉ. కేలను పగ్గముల్ గొని యొకించుక గాళ్ళను సాచి ముందుకు
వ్యాలను నూగుచుండ వెను కందున దొంగిలి పాటు నిల్చు ల
త్త్రులలనూచు వ్యాజమున జేతులు కక్షయుగంబు నందు జా
న్పాల కుచద్వయం బదిమి పట్టుచు నూచుచు గేళిసేయు గో
పాలుఁడు భక్తపాలుఁడు కృపామతి సభ్యుల కిచ్చు కోరికల్.

(నాంద్యనంతరమున నటీసూత్రధారులు ప్రవేశింతురు)

నటి—దేవా! యీనాటకము రక్తికట్టించుట దుస్తరమని నా యభిప్రాయము.

సూత్ర—సఖి! ఏమిది ముందుగనే యిటులాడుచుంటివి. ఈ నాటకకర్త యెవ్వరో యెఱుంగుదువా ?

నటి—ఎప్పుడయితే నాందీపద్యము శ్రీవేణుగోపాలమూర్తిని గూర్చి వ్రాయబడియున్నదో అప్పుడే నాకు స్ఫురించినది. ఆమహానీయుఁ డీయాంధ్ర ప్రపంచమునకు బ్రాతవాఁడు కాని క్రొత్తవాఁడు కాఁడు. ఇంకామీఁద వివరము వలయునంటిరా వినుండు:—

సీ. తాలిగుండెను సహా లక్కగా గరగించు
రహి లాలు గోహారు వ్రాసినాడు
యతులకు మతిగూడ వ్యామోహమున ముంచు
వహి గూల్బకావలి వస్సినాడు

నవరసగా మదికెంతో నవరసంబులు గుల్క
మించు మువ్వర్జి రచించినాడు
కనని వినని వింత కల్పనల్ కొని ప్రీతి
జ్ఞాపాండవంబు నొనర్చినాడు
తే. స్త్రీలకు పతిత్వ మొరుల్లకు దేవ భక్తి
తెలుఁగఁ గృష్ణవిలాసంబు చేసినాడు
గోపబాలుని భక్తుండై నాపురాన్వ
యుండు సుందర రామయాఖ్యుండు సఖుండ.
ఇంకామహాసీయుని కవిత్వశైలి యెంటివా?

ఉ. చెప్పుపుటంబు లెంతయును బెట్టిన కొద్ది పసిండిమేల్మియై
పొచ్చుగు గాంతిఁగల్గి మరి యేకడ లేని మృదుత్వ మొంది క
మ్మచ్చున తీఁగదీయు కోలఁ దండము సున్నిత మబ్బ సాఁగున
ట్లచ్చుగ నుండు పీని తన నాద్భుత ధోరణి యన్ని రీతులన్.

సూత్రి—[నవ్వి] చెలీ! యీకవియొక్క కవిత్వమును గూర్చి యద్భుతముగా వచించుచుంటివి. క్రియకు నాటకము కళ కట్టదను చుంటివే? యేమీ యీవైచిత్రియము అంకవిభజనము రంగపటాలి, పాత్రౌచిత్యములు సరిగా నుండవనియా?

నటి—ఎంతమాట! ఆవిషయములో నీతని కందినవారలు లేనే లేరు.

సూత్రి—ఎందుల గూర్చి వచించుచుంటివి!

నటి—ఎందును గూర్చి యనుచుంటినా? ఇది కేవలము రౌద్ర రస పూరితమైన నాటక రాజము—ఈతని కవనాచమత్కృతి శృం గార రసప్రవాహమందొప్పును ఎట్లంటిరా?

ఉ. తీరుగ జన్మమధ్యమున స్త్రీలను గాంచని వారి[కి] సహా
బోసక మున్నెన్నమ ప్రస్తుతో మయు నను గ్రాముక్తి శృం

గార రసంబు వ్రాయుట నిగారవు సొమ్ముగు పీని వర్ణనిం
కారసమున్ వినా చొరవ దన్యరసంబుల యందు నేంతయున్.

ఆకారణంబున కళ కట్టదేమో యని యంటిని.

సూత్రి—[వికటముగా నవ్వి] ఇదియా నీయూహ. అబలవు గాన దుర్బలమగు నూహచే నట్లంటివి. మహాకవుల కీరసమారసము నీవర్ణన నావర్ణనాయని యున్నదనుకొంటివా? వారి కలమునకే వర్ణనలు నేరసంబు లబ్బవు. ఆసంగతి నేవచించనేల నాటకానంతరమున నీకే విదితమగును,

(అంతి తెరలో దివ్యవాని ధ్వని)

నటి—[పైకిజూచి] దేవా! అల్లదే వాయుజుఁడు నభోమార్గ మునసుండి ద్వారకకు వెడలు చున్నవాఁడు. నాటకపు పాత్రలు రంగ స్థలమున బ్రవేశించు చున్నయవి. రండు వెడలుదము.

సూత్రి—మంచిది.

(ఇరువురు నిష్క్రమింతురు)

శ్రీ రస్తు.

శుభమస్తు—అవిఘ్నమస్తు.

గర్వభంగము

బలరామగర్వభంగము.

ప్రథమాంకము.

ప్రథమరంగము—ద్వారకబయలు.

(ఆంజనేయులు ఆకసమార్గమునుండి క్రిందికి దిగును)

ఆంజ—(ఆశ్చర్యముతో) ఆహా!

ఉ. ఉన్నతమౌ ద్రుమంబులు, మహోన్నతమౌ నగరాజ పంక్తి, అ
త్యున్నత శృంగవర్గము, సమున్నత ప్రస్థచయంబు, దీర్ఘమౌ
తిన్నని నిర్ఝరంబులు నదీనదముల్ గుహ కందరంబులన్
జెన్నువ నెన్నయోధ్యపురి చెల్వము తీరుగ నున్నదేకదా ?

ఏమీ! యీయద్భుతము [తలపంకించి) అద్భుతమున కేమున్నది యిది తప్పక అయోధ్యాపురియై యుండవలె. (కొంచెము నిదానించి) కాకేమి? యిది తప్పక దశరథ రాముని ముఖ్యనగరమే కాకుండిన కించితయినా వ్యత్యాసముండదా! (సంతోషముతో) బలే! బలారే!! భళిరా!!!

సీ. భరతుడు ఛత్రంబు బట్ట సుమిత్రాత్మ
జులుహాయిహాయిగ సురటివీవ
వామభాగంబున భూమిజ కూర్చుండ
కపులు రక్కసులు ముంగలనునిల్వ

కైక సుమిత్రయు కౌశల్య హర్షింప
వానర రాక్షస ప్రభులు కొల్వ
పవనుడొత్తంగను పాదద్వయంబును
తపసులు వేదమంత్రమును జదువ

తే. సుగలు సురవృష్టి గురియింప సొంపుమీర
నప్సరలు నాట్యమును సల్ప నద్భుతముగ
ద్రుహిణ రుద్రుడు దిక్పతుల్ స్తుతి యొనర్ప
కంటి రాము పట్టాభిషేకమున పురిని.

ఆహా! యిప్పటి కెంత కాలమైయుండును? [తలపంకించి) అది త్రేతాయుగము. ఇది ద్వాపరము (మరల తలపంకించి) ఓహో! సరే శ్రీరామచంద్రమూర్తి తన పట్టాభిషేకకాలంబున వానరుల కందరకు కోరిన వరంబులు కూర్చియున్నాడు, నే నప్పటిలో:—

తే. స్వామి! మీదర్శనము వేండి వలయునన్న
ద్వాపరంబున కృష్ణావతారమందు
[illegible]మను రామావతార దర్శనము నిత్తు
నంచు వరమిచ్చె చేరువ యయోధ్యనద్ది.

ఆమహనీయుడు సెలవొసంగిన గడువు నేడు కాదుకదా? (రివ్వుమని ధ్వని వినబడును. పైకిజూచి) ఓహో! యెవరో విమానము పైనుండి యరుదెంచుచున్నవారు. మా రాముడా, రఘురాముడా, దశరథ రాముడు, శ్రీరాముడు కాదుకదా (పైకి చేతులెత్తి నమస్కరించుచు)

ఉ. రామ! దివాకరాన్వయవిరాజితసోమ! అమర్త్య సంచయం
బోమలలామ! దైత్యులమదోద్ధతి బాపగభీమ! భక్తులం
దామెతమైన ప్రేమ గుణధామ! అయోధ్యకు సార్వభౌమ శ్రీ
రామ! జోహారు, జోత రఘురామ శుభంకరనామ రాఘవా.

(ప్రవేశము నారదుఁడు)

నార—(స్వగతమున) కలహ భోజనము లేక నీమధ్య మనసు వ్యాకులముగా నున్నయది నేఁడుకదా సుదినము. నాచమత్కారము వలన యీకపినాయకునకు నాద్వారకా నాయకునకు పోరు గల్పించెద (సమీపించి ప్రకాశముగా) ఓహో! కపివర్యా! ఏమీ యిచ్చట సంచరించు చుంటివి?

ఆంజ—ఓహో! నారదమౌనీ! ఇది రాముని నగరముగు అయోధ్యాపురికదా?

నార—(నవ్వి) ఏనాటి అయోధ్య? ఏనాటి రాముఁడు అది త్రేతాయుగమునాటి చర్య ఇది ద్వాపరయుగము.

ఆంజ—(ఆశ్చర్యముతో) ఆ! యేమీ! యిది అయోధ్య కాదా?

నార—కాదు ముమ్మాటికిని కాదు.

ఆంజ—మహాత్మా! మీరట్లు కాదని వితర్కించిన నేనేమి మనవి చేయఁగలను.

నార—హనుమంతా! అగుననుటకు నీకేమైనను గుర్తులు కలవా?

ఆంజ—లేకేమి? యిటు వినుము.

ఉ. సీతమతోటి రాముఁడభిషేక మయోధ్యను బొందునాఁడు నే
బ్రీతిమెయిన్ జరించితి విభీషణు సూర్యతనూజుఁడాదిప్ర
ఖ్యాత కపీంద్రనాథులతో నాగిరియందున, స్నానమాడితీ
పూఁత నదీజలంబుల నపూర్వముగా దిరుగాడితివ్వనిన్.

కావున యిదితప్పక రాముని నగరమే యని నాయభిప్రాయము

నార—నీవునాఁడు సంచరించిన నగర మీనగరముకాదు. ఇది గోవర్ధనగిరి నీవు స్నానమాడినది సరయూనది. ఇది యమున. నీవుతిరిగినది అయోధ్యాప్రాంత వనభూమి. ఇయ్యది ద్వారకాప్రాంతము.

ఆంజ—దేవఋషి! యిదే ద్వారకానగరమా?

నార—అవును

ఆంజ—దేవా! దీనికధిపతి యెవ్వరు!

నార—ఎవ్వరా? ద్వారకను గాంచి అయోధ్యయని భ్రమజెందినట్లుగా నీవు [illegible]రస్వామి నామము విని మీస్వామి నామ మని భ్రమించక మానవు. కానీ రెండక్షరము లాతనికంటె యీతని నామము నందధికము

ఆంజ—(ఆశ్చర్యముతో) ఏమీ యీపురాధీశుని పేరు రాముఁడా

నార—యింకా రెండక్షరము లెక్కువ యున్నవాతనికిఁదా

ఆంజ—అవి యేవో వచింపుఁడు

నార—వచించిన పిమ్మట నీకాగ్రహము వచ్చునేమో;

ఆంజ—ఎందులకు?

నార—ఎందులకంటివా? మీ రామునికంటె యీమహనీయుని నామము "రామ" శబ్దముతో నొప్పినదైనను "బల" శబ్దము గల రెండక్షరము లానామమునందుండుటచే నీకు కోపము వచ్చునని జంకుచుంటిని

ఆంజ—ఆ తెలిసినది. "బలరాముఁ" డనియా పల్కుచుంటిరి. ఎందులకీ బలశబ్దము?

నార—వైయాకరణ వేత్తవు. మహాపండితుఁడవు. నీకు బలశబ్దము కర్థమే తెలియదా?

ఆంజ—తెలియకేమి! మిగుల బలశాలియని. అయితే యీనామము పుట్టుకనామమా? లేక పెట్టుక నామమా! మా రామునికంటె యెక్కువ బలశాలియా? ఆతఁడు చేసిన మహాకృత్యము లెవ్వి?

నార—శ్రీరామచంద్రుఁడొనర్చిన మహాకార్యములను నేకరస్తుము; తరువాత నీతని చరితము తెల్పెదను.

ఆంజ—అయినచో వినుమ[redacted]

సీ. సిగ వేయుటకు కురుల్ చేకూరని యపుడె
తాటకి యను దాని గీటడంచె
ధర తప్పటడుగులు సరిగ వేయక మున్నె
గాధేయు సవనంబు గాచెసుమ్ము
శరముసంధించి పూర్వసరణెఱుంగని నాడె
అలసుబాహుని దెబ్బ కిలనుకూల్చె
నూఁగు మీసము కాంతి బాగ తేఱకొ లేదొ
హరు విల్లు పుసుకగా విఱచివైచె
తే ఇరువదొక సారి నృపతుల శిరచయంబు
తెఱగిన పరశురాముని గరువ మడచె
రాముఁడన కేవలము పరబ్రహ్మమరయ
ధాత్రి దుష్టశిక్షణ కవతార మెత్తె.

నార—ఓహో! పావనీ! రామునికథ యెంత విన్నను వినవలెననియె తాత్పర్యము. ఏదీ! యింకా నామహానుభావుని పరాక్రమవిక్రమము నాపాపిష్టి వీనులయందు జొప్పించి పవిత్రునిగా నొనరింపుము!

ఆంజ—ఋషివర్యా! ఆమహనీయుఁడు తండ్రి యానతి మెయి పంచవటికేగి నాతియగు మహీజాతతోను; భ్రాతయగు లక్ష్మణుని తోను పర్ణ కుటీరము నుండుతఱి:—

సీ. ధర పడియార్వేల ఖరదూషణాదుల
మూండి డాలక లట్ల పుచ్చెలాడ్చె.
మాయల మారియౌ మారీచు క్రోసులో
బడునటుల్ దెబ్బకు పడగజేసె
బలశాలి యని ఖ్యాతి వడసి చరించిన
వాలి నొక్కమ్ముకే కూలఁగొట్టె

గొప్ప గొప్పలలచే నొప్పారు నుదధిని
కాలువరీతిగా గడచిపోయె
తే. యక్ష గంధర్వ సుర సిద్ధు లడల'జేయు
లోకకంటకు దశకంఠు ద్రుంచివైచె
రాముఁడన కేవలము పర బ్రహ్మమరయ
సాధ్వి భూజాత నిజముగా జగముతల్లి.

అట్టి మహాత్ముఁడే రాముఁడను నామముతో వెలఁగియుండఁగా బలరాముఁడనని పేరు పెట్టుకొనిన యీతఁడెంతటి మహాకృత్యము లొనర్చియుండెను? అది యెవ్వియో కొద్దిగా నానతిప్పింపుఁడు.

నార—(స్వగతమున) ఆరాముఁడే యీబలరాముఁడని వచించిన యిఁక నాటకరంగమే లేదు. కావున యుక్తిగా పోరాటము కల్పించవలె (ప్రకాశముగా) వానరేంద్రా! శ్రీరామచంద్రుని బాహుబలము గుణాతిశయంబులు నెఱుఁగని వారు లేరు. ఆమహనీయుని చారిత్రమే కదా గొప్ప రామాయణ గ్రంథమై లోకమంతయు ప్రకాశించుచున్నయది. ఆ మహనీయునికి మ్రొక్కని వారలు లేనే లేరు. అతనినే దైవాంశ సంభూతునిగా నెంచుచున్నవారు. అట్టివానికే "బల" శబ్దము లేదు గాని:—

తే. వృషభ ధేనుక దైత్యాలం బిసువురొకనా
బకరక్కసులను నాతఁ డుక్కడంచె
నంతమాత్రన బలరాముఁ డనుట దెల్సె
రామునకు సాటియే బల రాముఁడెందు.

రామునకు బలరామునకు ప్రీతి యంశమునందును హస్తిమశకాంతరము లేదాకలదు. హస్తిమశకాంతరమే కాదు. కొండకు గోపురమునకెంత వ్యత్యాసమో అంత వ్యత్యాస మిరువురందున కలదు అంతియే కాదు మహానదికిని పిల్లకాలువకెంత తారతమ్యమో యంత తారతమ్యము కలదు. రాముఁడెక్కడ బలరాముఁడెక్కడ!

ఆంజ—(పక పక నవ్వి) దేవా! ఋషివర్యా! బహుచక్కగా యోచించితివి. "బలహీనునకు బడాయిమెండు" అనిన తెలుంగువ నింకా యీతనికి పౌరుషనామము లున్నవా?

నార—(నవ్వి) వైయాకరణపండితోత్తమా! లేకనేమి? వినుము

క. బలభద్రుండు బలదేవుఁడుఁ బలరాముండు
బలుఁడటంచు పౌరుషనామం
బులు కలవా పైనెంచుము భళిభళి!
వాని బలశౌర్య పటుసాహసముల్.

ఆంజ—(కోపముతో) యేమేమీ! బలదేవుఁడంటివే; యీతఁడు దేవుఁడా? ఏమీ యీయాశ్చర్యము! అన్నా! ఏమి విపరీతము?

ఉ. భృత్యులుగా, నమర్త్యులనే యేలినజెట్టి దశాస్యుఁడైన యా
దైత్యనృపాలునిం దునిమి ధాత్రికి మేలొనఁగూర్చె రాముఁడా
దిత్యుఁడు గాక జావునకు దీటైన రక్కసులొక్క రిద్దరిన్
మృత్యువు వాతవేయ నతఁడే బలరాముఁడు దేవుఁడాతఁడే!

మహాసింధూ! నిజముగా యీబలదేవుఁడే దేవుఁడైనచో పాదధూళిచే ఱాతిని నాతిగా నొనరించి, అతిబాల్యముననే శివుని విల్లు పుడకగా విఱచి; భూలోకమాతయగు సీతను చేపట్టి సత్యవాక్పాలనకై కానలకేగి ఖరదూషణాది సేనవేల రాక్షసులను ద్రుంచి ముల్లోకకంటకుఁడగు దశకంఠుని పుత్రమిత్ర బంధువర్గముతో బరిమార్చి మహామునులకు మహోపకారమొనర్చి పట్టాభిషేకకాలంబున దేవతలచే మహేంద్రాది దిక్పాలురచేత నీజగత్సృష్టియగు స్రష్ట లయకారకుండగు మహేశ్వరునిచేత నుతిగన్న మాదశరథరాముఁడు, మాజానకీరాముఁడు మాజెజెయిరాముఁడు, మారాముఁడు, మారాఘవరాముఁడు, మాసాకేతరాముఁడు, మత్ప్రాణదైవమగు శ్రీరాముఁడు, మాస్వామినియే! దైవమని చెప్ప వచ్చును? దేవాదిదేవుఁడని వాకృచ్చ

నా! లేక త్రిమూర్త్యాత్మకస్వరూపమని యెంచఁబగిన దత్తాత్రేయమూర్తికిఁ గూడా పైవాఁడని వచింపవచ్చునా? లేక యఖిలాండకోటి బ్రహ్మాండమునకంతకు గొప్పకాంతి నొసంగెడు పరంజ్యోతియని పల్కనా! ఆహా! రామశబ్దమునకు ముందు "బల" శబ్దముండుటయే ప్రాణకంటకముగా నుండఁ పైగా "దేవ" శబ్దము కూడా యుండినటుల వాకృచ్చితివే అన్నా! నామదిలో కోపాగ్ని ప్రజ్వరిల్లుచున్నది (పండ్లు పటపటకొఱికి) హా! నాయొడలంతయు భగ్గున మండుచున్నయది. నాస్వామికంటె, నాప్రాణదైవముకంటె, నాదేవాదిదేవుని కంటె, వేఱొకదేవుఁడు వేఱొక బలుఁడున్నాఁడా? [తండలుతలచి] కానీ యీబలము యీదైవశబ్దము యొక్క చేవఁ జూచెదగాక, దేవా! ఋషీంద్రా! ఆబలుఁడను వాని చెంతకేగి యుద్ధని పల్కుము

మ. బలరాముండను పేరునందు "బల" శబ్దం బొప్పుగా దీసి తా
నిల రాముండను పేరుతో మెలఁగగా నిచ్ఛించునో లేనిచో
గలుషం జూచునొ చేయి, రెంట నెదియో కానోపుగా గావునన్
దెలుప్ వేఁడెద సీరపాణి తలఁపే తెంచిప్పుడే తాఁ పా!

నార—(స్వగతము) బాగుగా కోపము పురెక్కించితిని. ఇఁక సమరము జరుగుటకు సందేహము లేదు బలరామశబ్దములో "బల" శబ్దమాత్రము తీయుఁడు. సరే (ప్రకాశముగా) పావనీ! స్వామిభక్తి యన్న నీయదియే, వహ్వా! నీప్రభు పరాభవము నీయది కాదా? నీయట్టి భక్తాగ్రేశ్వర చక్రవర్తిని, నమ్మినబంటును త్రిభువనములయందును జూచియుండలేదు. బలే! నీసామర్థ్యము నీయెదుట పొగడిన స్తుతిపాతముగానుండును ఐనను వినుము:—

క. పుట్టీ పుట్టుటలోనే పట్టుగ
రవి బింబమావు పండను భ్రమతో.

మిట్టితివి దివికి సాగర,
మిట్టే దాటితివి లెక్క యితఁడన నీకున్.

కావున వాతనితో పోరాటము నీకు బాలుకతో చలగాటము వంటిది

ఆంజ—ఋషివర్యా! జాగేటికి? వేగముగాబోయి "బల" శబ్దము తొలగించుకొనుటయో లేక కలహమునకే తెంచుటయో రెంటిలోనేద్దియేని తెలిసికొని రావేఁడుచున్నాను. హూం త్వర. త్వర.

నార—అంతవరకు మీరెచ్చటుందురు.

ఆంజ—అల్లదే! పర్వతశిఖరము దానిపైన విహరించుచుండెద.

నార—మంచిది (స్వగతమున) సరే! మన మనుకొనిన యట్లే కలహము జరుగుట యధార్థము. ఏమన?

మ. బలశబ్దంబును దీయనొల్లఁడు కదా వైకుంఠు సద్భ్రాత, పో
కలుషంబుజూడక జేయిమానఁడు కదా కార్పణ్యతన్ వాయుజుం
డలరున్ ఘోరరణంబు యాదవకపీం ద్రాధీశులకున్ వహ్వరే!
తెలుపన్ శక్యమెనాడు సంతసము ప్రీతిన్ తద్దినంబందునన్.

(ప్రకాశముగా) కపీంద్రా! యిదే వెడలు చుంటిని. ప్రవిదారణమే ప్రధానమని యెంచుకొనుము.

ఆంజ—అటులైన మరీ సంతోషము. పదండి నిమ్ముఁ గొంతదూరము సాగనంపెద.

(ఇద్దరు నిష్క్రమింతురు.)

(తెరవాలును)

ద్వితీయరంగము.

ద్వారకానగరము—శ్రీకృష్ణునిమందిరము.

[ఉన్నతాసనముపై శ్రీకృష్ణబలరామ సాత్యకి నారదులు ప్రవేశింతురు]

బల—(మిగుల కోపముతో) మౌనివరా! ఏమేమీ? ఆకపిగాడు, అమర్కటాధముఁడు ఆగోఁతిగాడు నన్ను కూసిన కూతలకు ప్రత్యుత్తర మీయ కూరకుంటిరా?

నార—ఏమని?

బల—ఏమని? అని చెప్పవలెనా? ఓయీ కొండమున్క!

ఉ. రామునికంటె యెందు బలరాముఁడు తక్కువ సాహసంబునా?
భీమ పరాక్రమ శౌర్యమున బింకపు పంకము లోఁన, నెంచవాఁ
డేమహిమంబునం దతని కీడవఁడొక్కటి తక్క భార్యనా
రాముఁడు కోలిపోయె బల రామునకా యగబాటు లేదుగా

అని వచించలేకుంటివా? అప్పుడా కపిగాడు శిరమెక్కఁడనో పెట్టుకొని జగముచుట్టిన వానికిఁక నోరు నొక్కుకొని యూరకుండఁడా

శ్రీకృ—అగ్రజా! నీవాడిన మాటయే నాతని చెంత నారదమౌని వచించిన మనదగ్గఱకే తెంచి తిరుగ జవాబు చెప్పె నెక్కడిది? వాలముతోఁ జుట్టయే వార్ధికినో విసరకుండునా విన మా[illegible] చర్యలు.

సీ. అవలీల యుదధినే, జవమొప్ప చిటికెలో
ధర బిల్వకాల్వట్టు దాటినాడు
అన్ని యున్నని జెప్ప నలవికానట్టి బల్
కొండలు చెండ్లట్లుకొన్నవాఁడు
రావణు కంటెను లక్ష మాయలు గల
మైరావణుని కసి మసఁగినాడు
ఒక్కఁడే లంకలో నొప్పారగాఁ జొచ్చి
పెక్కుదైత్యుల బలి పెట్టినాడు

తే. గీ. అధిక బలశాలి రాముని కతన వలన
ఖ్యాతి తనరారె నదిగాక కామరూపి
వ్యాకరణవేత్త తత్త్వజ్ఞుం డమల గుణుండు
వానితోఁ బోరి గెల్చుట వట్టిదనఘ.

ఆతనికి ప్రత్యక్షదైవము శ్రీరామమూర్తి.

సాత్య—అగ్రజులారా! పెక్కుసారులు రామాయణ గ్రంథమును చదివినవాఁడగుటచే నాకాహనుమ భుజాశక్తి గ్రాహ్యమే వేయేల? హనుమంతుని వలననే రామాయణగ్రంథము వెలువడినదని జెప్పవచ్చును ఏమంటిరా? ఆ హనుమ,

సీ. అర్కవంశీకునకర్క తనయునకు
గారాము చెల్మియే కలుపకున్న
అంభోధి లంఘించి అవనిజ వృత్తాంత
మెలమి రాముని కప్డు తెలుపకున్న
సౌమిత్రి మూర్ఛకై రాముఁడు విలపింప
వీకతో సంజీవి తేకయున్న
రామునాలశ్యమౌ రాకకీలుగుటకు
నెలదు భరతు కడ కేగకున్న
తే. గీ. కలదె రామాయణంబను గ్రంథరాజ
మంత యుత్కృష్టమౌ గాథ యడరుటకును
మిగుల కీర్తిగా యుక్తిగా నెగడుటకును
హనుమపాత్రయె కారణం బనఘ వింటె.

బల—(కోపముతో) అబ్బో! యీపలుకలకేమి? నాకు పిరికి మందు పోయుచుంటిరా? ఏమేమీ? నేనుమాత్ర మెంతమంది రక్కసుల నుక్కడగించితిని?

ఉ. దెబ్బకు నీల్గడే ధరను ధేనుక దైత్యుఁడు వత్సుఁడొక్కటే
బొబ్బకు భీతిఁ జెందడలె భూమిని కూలె ప్రలంబదానవున్

జెబ్బలువట్టి నేలఁబయి చిట్లగఁగొట్టి గతాసు చేయనే
అబ్బుర మొందరే బకుని అజ్జలుపట్టుక జీల్చి త్రుంచగాఁ.

[నారదుని వంకఁజూచి] ఋషీంద్రా! యిందతిశయోక్తి యేమున్నది?

నార—అవును నిశ్చయమే (పెదవి విఱచి) కాని యాతఁడు వేనవేలు. మీ రన్ననో లెక్క రక్కసులను నలుగురినో పదిమందినో జంపియుండును.

సాత్య—అగ్రజా! నీవు కోపించిన నేవచింపఁజాలను గాని ఆ యాంజనీతనయునిచర్య రామాయణ గ్రంథరాజంబున చదువగా, నాతఁడు దైత్యుల పాలిట మృత్యుదేవతయని వచింపవగు.

ఉ. వాలమునందు దైత్యులను వందలు వేలుగ జుట్టి వార్ధికిన్
లీలగవైచి చంపెను ధరిత్రిని గొట్టి వధించినట్టి దై
త్యాళికి లెక్కలేదు కనా హాతికిన్ మరి ముష్టి ఘాతకున్
గూలిన రాక్షసాధములు కోటులు మేటులటంచు నెంచనో

ఇందతిశయోక్తియుండదేని హనుమ సీతను గాంచిన పిదప అశోకా వనధ్వంస ప్రకరణము, లక్ష్మణమూర్ఛ కాలమందు కాలనేమి మున్నగు రక్కసులను బరిమార్చినచర్య, మూల బలనాశనము మొద. లైన తావులను రామాయణ గ్రంథమును జదివిన మీకేవిదితమై యుండు

శ్రీకృ—అగ్రజా! అతఁడు త్రేతాయుగము వాఁడు మనము ద్వాపరము వారలము. యుగ వివక్షతను బట్టి చూడ వానికున్న బలము, తేజము, సాహసము, ఆయువు మన కుండదు.

చ. కృతయుగమునకంటె త్రేతయుగము సన్నగిల త్రేతను కంటె ద్వాపరం
బతులిత ద్వాపరంబు కన నాయువు మానవ మర్త్యుల

తలికిని నాయుర్ బలము ధైర్యము లాది క్రమక్రమంబుగా
గతమగు గాన నాహనుమ కందను పోరనగూడ నెంతయున్

గావున నేదోవిధముగా నాతని సమాధానము పెట్టి పంపుట మనకు శ్రేయము.

బల—(లేచి కోపముతో) అనుజా! ఏమిది ప్రాకృతునివోలె యిట్లు పల్కుచుంటివి? ఒక్కకోతిగాడు వనచరుడు అవతారమూర్తులమగు మనలను అహంభావముచే తిరస్కరింపుచుండ నెన్నడో జన్మిన వానిగతిగా నూరకుండ మనియెదవా! ఏమీ నీయభిప్రాయము. "బలరామ" శబ్దములో "బల" శబ్దము తొలగించుకొని వట్టి "రామ" శబ్దముతో మెలంగ మనియెదవా? లేక రాము శబ్దము స్త్రీలింగముగా మార్చుకొని గాజులు తొడిగించుకొని యింట కూర్చొనమనియెదవా? ఎంతసిగ్గు, ఎంతలజ్జ! సాటివారలు విన్న నవ్వరా? ఓయీ నారదా! బుద్ధి విశారదా! ఇదే వినుము.

మ. బలరాముండను పేరునందు బలశబ్దంబొప్పగా దీయనే
హాలముం జేకొని యిట్టి తుచ్ఛమగు వాక్యంబుల్ ప్రలాపించునా
ఖలు మూర్ధంబొక పెట్టుతో నిలను నే ఖండంబు లౌనట్లుగా
సలుపన్ కుండిన సీరపాణినె చిఛీ శాఖామృగంబుల్లకా!

ఓయీ! నీవుపోయి నామూర్ఖుని యుద్ధసన్నద్ధునిగా గమ్మను. సాత్యకి సేనాసమేతుండవై పైనముగమ్ము. తమ్ముడా! నా వెన్నంటెదవా? లేక నింటను గాచుకొనియుండెదవా?

నార—(స్వగతమున) సరే మన మనుకొనినయట్లే సంగ్రామము జరుగుటకు సంశయము లేదు (ప్రకాశముగా) దేవా! శ్రీకృష్ణా! నన్ను మీరలు కలహకారణుడని నిందించినను సరే కాని యాకపిగాడు క్రిందు మీదెఱుంగక "బలరామ" శబ్దమునుండి "బల" శబ్దము తొలగించ వలసినదని ప్రేలిన ప్రలాపములు విన్నట్టి నామనమె క్రోధానలముతో? మండిపోవ నిశ్చయము గానా సమయంబున నీబలదేవుడే

యచటనున్న హాలముకొలది శిరముపై బెట్టినరీమాటాడకుండునా; మీరెక్కడ? వాడెక్కడ? హస్తిమశకాంతరము.

ఉ. మీరవతారమూర్తులు అమేయులు నవ్యయు లప్రేయులా
ధారులు నీజగత్త్రితయ ధారణకట్టి మహాత్ములైన మీ
తోరణ మాచరించుటకు తూకొన నెంచుట యానలీముఖుం
డూరక నేలంబోవునది యొయ్యన నెత్తికి ప్రాముకొంట మే.

కాక వానికట్టి గర్వమా! మిగుల శాంతమూర్తులును దిగంతయశో విశ్రాంతకీర్తులునగు శ్రీరామమూర్తికి బంటుకింత బంటునై యుండి యిట్టి తొందర వాక్యంబులుచ్చరించి సంగరంబునకు ఢీకొననెంచుట యారాజేంద్రుని కీర్తికి భంగము కాదా ! దేవా ! యిప్పట్టి నాకపిగాని గర్వ మణంచకుండా యుండరాదు.

సాత్య—యిట్టివాడు వాడే గిట్టక మానడు

శ్రీకృ—(స్వగతమున) ఇది "బలరామ గర్వభంగ" ప్రకర్ణ కందా! నేనీతని వెన్నంటిన అది జరుగదు. కావున యుక్తిగా జవాబిచ్చి యొక్కనినే పంపెద (ప్రకాశముగా) అగ్రజా! మనకింకను వైరులు కలరు. మనమందఱు మొక్కపెట్టుగా నాష్టవంగాథమని తాకుటకై వెడలిన తలుపుతీసిన యింట కుక్కలు ప్రవేశించినట్లు వైరులు మన యంతపుర జొచ్చి అల్లరి చేయక మానరు అకారణంబున నేనింటివద్ద కాపుండెద. సాత్యకి పురిచుట్టు కావలి కాయుచుండును. మురహర హయగ్రీవ సేనానాయకులతో నావానరుని పొగరడంచుము. ఆకోఁడు నీకు లొంగని యెడల నేనేవచ్చెద.

బల—(ఒక్కపెట్టున నవ్వి) తమ్ముడా ! ఎంతమాటాడితివి ! ఒక్కకోతి గాన్నికై మీరెంతమంది నావెంట రావలెనా? చూడుము:—

ఉ. వాలము బట్టి యెత్తి చలుపన్ బయిగొట్టి యనంతరంబునన్
ళీలగ త్రిప్పు త్రిప్పునను త్రిప్పి గుప్పునుక నబ్ధి మధ్యకున్

3

గూల గిరాటు వేసెదను కూలి వికుంఠము నున్న రాము ముం
గాలను వ్రాలి మ్రొక్కిలెద గావలెగా బలరాము చేతకున్

(అని లేచి) తమ్ముడా! సాత్యకీ నీవు సమరభేరిని వేయింపుము. మురహరహయగ్రీవాదులకు కబురు పంపుము శ్రీకృష్ణా! అంతఃపురంబునతి జాగరూకుడవై మెలంగుము, నారద మౌనీ! మారాక యా కపిగానికి కృతపరచుము. జాగుచేయ వీలు లేదు. రండు

తక్కినవారు— మంచిది

[అందరు నిష్క్రమింతురు]

(తెఱవాలును)

తృతీయరంగము.

ద్వారకానగర ప్రాంతము—కొండలప్రదేశము

[ప్రవేశము. ఆంజనేయులు]

ఆంజ—(ఇటునటుఁజూచి) ఏమీ యింకను నారదమౌని రానే లేదు.

మ. కలహంబందున చేయిఁగల్పుటకు గా గాంక్షించెనో లేదొ యా
బలరాముండతి భీతిజెంది బలశబ్దంబున్ దొలగింపఁగా
నెలమిన్ సమ్మతి నొందెనో యటులగాదేని చమూయుక్తుఁడై
అలుకన్ డాఁకగ వచ్చునో వినుట కత్యానంద మయ్యెం గదా.

(మరల యిటునటుచూచి) ఓహో! సరే అల్లదే మౌనివర్యుఁడరుదెంచుచున్నవాఁడు ఏదో యొకటి యిప్పుడే తెలగలదు

(ప్రవేశము. నారదుఁడు)

నార—పావనీ! యీకాలములో మాటలకు బెదరువారుండురా?

ఆంజ—అనగా బలశబ్దము తొలగించుకొనుటకిచ్ఛించ లేదా?

నార—ఏలాగున యిచ్ఛగించును. అతనికి హనుమ త్రేతాయుగమునాటి వాఁడనియును తాను ద్వాపరను వాఁడ ననియును తనకున్న బలము దార్ఢ్యము నీకుండదనియును మదిలో "ఊహ" పైకిమాత్రము:—

ఉ. త్రేతమునాటి వాయుజుఁడు తెంపున, ద్వాపర కృష్ణుడైన స
ద్భ్రాత ప్రియాగ్రజుఁడు బల భద్రునితో బలదేవుతోఁడ ని
ర్మాతలయస్థితుండు బల రామునితోడ రణాభిధేయమున్
బ్రీతినిగోరగా నిడక వీడిన దిట్టరె పెద్దలిమ్మహిన్.

అని వచియించెఁ

ఆంజ—ఆ. అటులనా? నాకును భుజములు తీటగానే యున్నవి ఏలాటి త్రేతాయుగము. ఎట్టిటి రామ రావణ సంగ్రామము. ఆకాలమున నెన్నివేల నెన్నిలక్షల నెన్నికోట్ల దానవులను రూపుమాపి యుంటినో. యది గతించిన మొదలిప్పటివరకు చలిచీమనైనను జంపియెఱుంగ. నేటికి మాదయవలన మంత్రిగానచంద్రుని యనుగ్రహమున బలరామాదులతో సంగ్రామము పొసగినది. ఆహా! యేమినా యదృష్టము?

క. రాముని భృత్యుఁడను పరశు,
రాము నెఱుంగుదును పొందు ప్రద్రవనుట మా
రాము నెఱిగి సరే బల,
రాముని నేడుక నెదనగు రామ త్రికంబున్.

సరే అది యటుండనిండు.

ఉ. రాజులఁ ద్రెంచెగా బరశురాముఁడు చెండ్లతెఱంగు నట్టి వి
భ్రాజితశాలి యిట్టిఘను రాముని చే నవమాన మొందె యా
రాజసమూర్తికంటె బలరాముఁడు నెందున గొప్పవాఁడు స
త్తేజము నందునా మిగులతేఁకువ నందున నీకె యందునా?

ఏమీ? యుద్ధమనగా భీతిజెందుదునని తలంచెను కాంబోలు, అట్టి శ్రీరామచంద్రుని భృత్యుఁడని యెఱుఁగఁడా!

నార—కపివర్యా! బలరాముని తలంపు వట్టిదిగా నెంచరాదు నీవు త్రేతాయుగము నాటి వాఁడవు. వృద్ధుఁడవు ఆకారణమున బలరాముని యొంటరివై యెట్లెదిర్చెదవు. యుద్ధనైపుణ్యముకూడా మఱచియే యుందువు.

క. రాముని దాడియనఁగ బల,
రాముఁడు తన సేనతోటి రణరంగములో
భీమపరాక్రమ విక్రమ,
రామ త్రితయంబుగతిగ రాచునునిన్నున్.

అనగా పరంపరలైన సైన్యముతో బలరాముఁడు రణరంగములో రాము, పరశురామ, బలరాముఁడనుమూఁడు రాములగతిగా తాఁకును. నీవేమిచేయఁగలవో నాకు దోచకున్నయది.

ఆంజ—అదియా! విూసందియము నాకు ముసలితనము లేకుండగ బలము చెడకుండగా యుండులాగున మజ్జననియగు భూజాత, పట్టాభిషేక కాలంబున వరమిచ్చియున్నది అందువలన బలము చెడలేదు. ఇక సంగ్రామ నైపుణ్యము మఱచితివంటివా అస్త్రప్రయోగ మసలే యెఱుంగను. శస్త్ర మెప్పుడును వినియోగించి యుండలేదు.

క. దైవమొసంగిన గాళ్ళను,
భావింపఁగ జేతులుండ బాణములేలా?

కావసిన రాలున్నవి,
దేవా వర్షింబు గతిగ తెగకురిపింతున్.

నాకురాళ్ళె బాణములు వృక్షములే ఖడ్గములు.

(అంత తెరలో కలకలము)

నార—పరే సైన్యము దాపయినది.

ఆంజ—ఇదే యీకొండ శిఖరము పైకిఁబోయి రాళ్ళవర్షముచే శత్రుహతంబు గావించెద. (అని కొండశిఖరమున కెక్కును)

నార—ఏనొక వియుక్తప్రదేశమున డాగి యీపోరాటము కనుల పండువగా గాంచెద. (అని నిష్క్రమించును)

(ప్రవేశము బలరాముఁడు మురహార హాయగ్రీవులతో)

బల—ఏడీ కపిగాఁడు ?

క. మనరాకకు మనఢాకకు,
మనవీఁకకు భయముచెంది మాయంబై యా
వనచర మెటకో తోఁకను,
ముణుచు కరిగె కాకయున్న పోరదె మనతోన్.

ముర—దేవా! మురహరుని దెబ్బకు హరహరా యని యా హరి నేలఁ గూలకుండునా?

హాయ—హాయగ్రీవుని వేటునకు రెండు తునియ లవకుండునా?

ఆంజ—స్వగతమున ఓహో! నేను పారిపోయితినని యెంచుచుంటిరి కాంబోలు! సరే నేనున్నట్టు సూచింపఁజేయుటకై యీ రాల వర్షము నొక్కసారి కురియింపఁజేసెద అని దడదడ రాలను రువ్వును.

బల—ఏమిటీ శిలావర్షము. అని [పైకిఁజూచును.]

ముర—[పైకిఁజూచి] అదిరా కోఁతిగాఁడు.

హయ — ఇదేమిటోయి నారదుఁడు వీనిని గూర్చియేన గోరంతలు కొండంతలుగా వర్ణించి యున్నవాఁడు

బల — ఓయీ! వనచరుఁడా! మాటాడవేమి? కపిగా!

క. నలుసంత కలవా లేవో
బలశబ్దము తీసి రామ వచనము పేరన్
మెలఁగెదవో లేకుండిన
కలహమునకు రమ్మటంచు కబురంపితివా

కానిమ్ము నీమద మడంచుటకై —

క. బలభద్రుఁడు బలదేవుఁడు
బలరాముఁడు బలుఁడు వచ్చె బలమును జూపన్
బలిముఖ! రారమ్మిదె నిన్
బలిపెట్టక విడదు బలుఁడు పాఱేవగానీ.

నీవాక్కు బలశబ్దము దీసికొన మంటివే! ఎన్ని బలశబ్దములు చూపితినో చూఁడు [హలముపైకెత్తి] ఇదిగో హలము జాగ్రత.

ముర — దేవా! యీకోఁతిరూప మందు మూరెడుపొడవు లేదు ఇదియా మనల నెదిరించునట [పైకిజూచి] కోఁతీ! తెమ్మఁడూ! రావేమి? [అని కేకలు వేయును.]

హయ — ఓయీమల్లు! మల్లుఁడనియా కజ్జాకు కాలు దువ్వుచుంటివి?

ఉ. గ్రావములన్ జరించుచును కాయలు పండ్లను మెక్కి హాయిగా
ద్రావుచు నిర్ఝరమ్ముల జలంబుల మ్రాకుననుండి మ్రాకుకున్
ఠీవిగ దూఁకుచున్ మనక ఢీకొని యాబలదేవుతో హయ
గ్రీవ మురారితో గలను 'కెంచుట మృత్యువు తెచ్చుకుంటయా.

నీపాపముఁ నేటితో బద్దలైనది రారమ్ము.

ముర — ఓరీ అటవి నట్టి! ఓరీ! వెకిరింత! ఓరీ! తరులమోఁక మొకమా!

క. మారాకకు భయమొందుచు
సారుగ మేరువు సరికి శైలశిఖరమున్
దీరుగ జేరితి వౌరా
రారమ్ము పదమున నల్చి రాచెద నేలన్

[అని మీసము దువ్వి తన కాలు క్రిందబెట్టి రాసి చూపును]

ఆంజ — [స్వగతముగ] వీరలు నన్ను దుర్బలునిగా యెంచి యనరాని మాటలనుచున్నారు. [ప్రకాశముగా] మురహర హయగ్రీవులారా!

ఉ. స్వేచ్ఛగ ద్రేల నేమిటికి శ్రీహరి వక్త్రి మొసంగె నంచునో
తుచ్ఛమనుష్యులార! అతి దుర్బలులార! ప్రగల్భులార! నా
పుచ్ఛము చేత మీకుతుకముల్ ముడిపెట్టి గ్రహించి యీమహా
కచ్ఛములోనికిన్ వయితు కట్టరసాతలమంటులాగునన్.

యిదే కాసుకొనుండు. (అని తన నాలము కొండనుండి మురహర హయగ్రీవులవరకు బెంచి వారల కంఠమునకు బిగించి తన చెంతకు లాగుకొని] ఓరీ! దురాత్ములారా యిప్పుడు పేలుఁడు. మిమ్ములనీతాలపైఁబెట్టి యొక దెబ్బతీసి నడివార్ధికి విసరివైచెద బలరాఁడు గిలరాముఁడు కూడా హాడలవలె. [అని వారలను గుంజును]

బల — (పైకిఁజూచి) ఆహా! వీఁడెవఁడో మహాశూరుఁడు వలెనున్నాఁడు అంతయేకాదు రాముఁడీతని ప్రత్యక్షదైవ మాకారణమున వీని కపజయ మనుమాటయుండదు.

ముర, హయ — (గజగజ వణుకుచు) ఓయీ! కపిరాజా! వందనము.

చ. ఎఱుఁగక నీమహాత్మ్యము కపీంద్ర! సహింపగరాని వాక్యముల్
త్వరపడి యాడినందులకు తత్ఫల మిప్పుడె పొందినారమా
పొరపడె బుద్ధిపంక్తులు పొల్పున లెంపలు వాయఁగొట్టి మ
మ్మరతిఁ బ్రోవుమయ్య శరణార్థుల మైతిమి వ్రాలితజ్జలన్.

ఇదే సి[illegible]ము లంటితిమి. శరణుశరణు [అని పాదములు పట్టుదురు

ఆంజ—ఓయీ! సైన్యాధిపతులారా! ఎంతగట్టిగా ప్రగల్భములను వచించితిరో అంత తేలికగా లొంగిపోతిరే.

ముర, హయ—అయ్యా! మూరెడు పైకెగయువాఁడె బారెడు క్రిందికి క్రుంగును.

ఆంజ—సరే! ముమ్మాటికి శరణమంటిరా?

ముర,హయ—ముమ్మాటికే కాదు పది ముమ్మారులకు కూడ

ఆంజ—[సంతోషముతో] పూజ్యులారా! మీతప్పులేదు మీరు మీస్వామికార్యార్థమై యేతెంచితిరి. శరణార్థులగుటచే మీరు పూజనీయులు.

ఉ. రాముని బంటు బంటు రఘురాము పదాబ్జము గొల్చువాఁడ శ్రీ
రాము కటాక్ష వీక్షణ పరంపర కష్టుఁడ నేను గాన మా
రాముఁడు మున్విభీషణుని ప్రార్థన గాంచి శమించె అట్టి శ్రీ
రాము హితోపదేశ ఘన రక్షకుఁడై మిము నేఁడు వీడితిన్

పోపొండుఁ ఎన్నఁడిట్టి బుద్ధిహీనపుపల్కులాడకుఁడు అని క్రిందికి దించివేయును]

ముర,హయ—బలదేవా! నమస్కారము. మేమిట నిల్వము

[అని పాఱిపోవును]

---

*

బల—[స్వగతమున] అమ్మో! వీడెవఁడో పిడుగువలె నున్నవాఁడు లేకున్న

ఉ. ఒక్కఁడె నాఁటుగా జలధియొక్కఁడె లంకిని గూల్చె, జంకులే
కొక్కఁడె త్రుంచె రక్కసుల నొక్కఁడె లంక దహించె, శంకలే
కొక్కఁడె పేర్చె రావణుని నొక్కఁడె సీతకు నార్త దెల్పె, నా
పెక్కున శూరుఁడౌట జయభేరిని వైచెను రాక్షసాళిలోన్

కావున వీనితోఁ బోరాటము మనకారాటమే ఏదోయొక ఉపాయమున్ని ఆవలకు దాటుటయే మంచిది. ఏమన?

చ. గెలచితినేని దైత్యులను గిటడగించిన యట్టి జెట్టియా
బలునకు కీర్తిగాఁడోకఁడు పైగొన లెక్కను మాటకంటె నే
గెలువక పోతినేని యొక కీశము కోడె యిదేమి చిత్రమో
బలుఁడు మహాబలుండనె దుష్ప్రథి హాస్యపు వేయి రెట్టులున్

అందుచే నొకయుపాయమున్ని ప్రస్తుత మిప్పటినుండి తప్పించుకొని తర్వాత వీనిని జయించుటకై యత్నింతము [ప్రకాశముగా] కపీంద్రా! నీకుకలహమే కావలెనా! లేక రామ హితోపదేశమె యవసరమా!

ఆంజ—అయ్యా! రామహితోపదేశమాలించి చాలా దినములైనది వీనులకు విందుగా నది యెద్దియో సెలవిచ్చి నన్ను కృతార్థునిగా జేయుఁడు

బల—అటులైనచో బాగుగా వినుము.

క. రాముని యనుంగు శిష్యుడు
భూమిని వాయుజుఁడు గాన పొల్పారంగా
నామహనీయుని మాటను,
నేమాత్ర మతిక్రమింప నఘుమగు కాదే!

ఆంజ—సాక్షాద్విష్ణ్వంశ సంభూతుండగు రాముని మాటను దాటు వాఁడెవ్వఁడు. అటులొనర్చిన పాపము కాదా!

బల—సరే అది ముమ్మాటికి నిశ్చయమేనా?

ఆంజ—ఓహో! కాదనుటకు నాతరమా!

బల—సరే! అట్లైన నచటనుండి కాలు కదల్పుము. ఇదిగో అది యేదియో తెల్పెద. (అని నిష్క్రమించును)

(తెరలో)

రాముడనగా బలరాముఁడని యెఱుఁగవా? వాయుజుఁడన భీముఁడని యెఱుఁగవా! గదాయుద్ధములో నేర్పుటలో నాకాతఁడు శిష్యుఁడని యెఱుఁగవా! మూర్ఖా! నీచదువు చట్టుబండలవా. ఫో. ఫో!

ఆంజ—ఆ. ఏమీ? బలశబ్దము తొలగించుకొనలేక, నాతో గలహింపలేక, పారిపోతు మాటలాడుచుంటివా నిలు నిలు. (అని క్రిందికిదూకును.)

[తెఱవాలును]

——

శ్రీరస్తు.

శుభమస్తు—అవిఘ్నమస్తు

గర్వభంగము

అందు

గరుడగర్వభంగము

ద్వితీయాంకము

ప్రథమరంగము—శ్రీకృష్ణునిభవనము

(శ్రీకృష్ణుఁడు సత్యభామతో నున్నతాసనముపైఁ బ్రవేశించును)

సత్య—దేవా! తరువాత యేమయినది? బావగారు సుక్షేమగా యింటికి జేరిరికదా!

శ్రీకృ—చెలీ! చేరినవాఁడు గావున సంతోషముగా నున్నయది,

సత్య—దేవా! కోపించుకొనకుఁడు సత్య చనువుచే నాడుచున్నది.

క. వాడుదురు పెద్దబావల,
నాడంగులతో సమానమది గాకుండా
యోడినవారలు దురమున
నాడంగులతో సమానమగుగా పురుషుల్

శ్రీకృ—సఖీ! ఇదియా పరిహాస సమయము. ఆకపివర్యుఁడు మాయన్న చేసినమోసమునకు కుపితుఁడై యున్నవాఁడు. వాని నిటకు రప్పించి కోపము చల్లార్పవలెను.

సత్య—ఆతఁడిట కెట్లువచ్చును?

శ్రీకృ—గరుడునికై కబురు పంపితిని.

[అంత తెరలో]

శ్రీకృష్ణ పరబ్రహ్మ స్వరూపంబెచట?

సత్య—దేవా! మాటలోనే యాతఁడే తెంచినవాఁడు.

(ప్రవేశము గరుడుఁడు)

గరు—దేవా! నమస్కారము. దేవీ! వందనము.

శ్రీకృ—స్వస్తి. ఓయీ! భక్తశిరోమణీ! నీవలన నాకొక కార్యము కావలసియున్నది.

గరు—దేవా! సెలవొసంగుఁడు.

సత్య—మన గరుత్మంతుని శ్రోత్రవానినిగా నెంచి యర్థించుచుంటిరేమి?

శ్రీకృ—ఓయీ! అపూర్వ ప్లవగ మొకఁటి మన ద్వారవతీ ప్రాంతమున విహరించుచున్నయది.

గరు—దేవా! వానినిటకుఁ గొని రావలెనా?

సత్య—మిగుల నాగ్రహముతో నున్న వాని నెటుల తెచ్చెదవు?

గరు—అమ్మా? ఆగ్రహమునకు గతంబేమి?

సత్య—మాబావగారు దానిని రేఁపి యున్నవారు.

గరు—అందువల్లను రాఁ డనియా? అటుల రాకుండినచో:—

క. మక్కుటబియ్యపు గింజను, పక్కి
కఱచుకొనుచు నెగసి పాఱెడు గతిగా
నెక్కొని యాకపిగానిని' ముక్కున
గఱచుకొని తెచ్చి ముంగల నిడుదున్.

శ్రీకృ— నీవంతటి వాఁడవే యగుదువు కానీ—

సత్య—దేవా? సంశయాస్పదమును జూపుచుంటిరేమి?

గరు—అయ్యా! మీదయ కలిగినచో నది యెంత పని?

క. ఘనవంత మూన కద్రువ, మును సుధ
గొని తెచ్చి యిచ్చి మోదముతోడన్
జననికి దాస్యము మాన్పితి, నఘా!
యిది యొక్క లెక్క యగునా నాకున్.

సత్య—ఓయీ! ఖగపతీ! నీపల్కు లద్భుతముగానున్నయవి. మహాగజము లేటబడి కొట్టుకొనిపోవుచుండ మశకములు గతియేమి కావలెను' అనుసామెతగా మిగుల బలశాలివని బలశబ్దమే పేరుగా నిడుకొనిన బావగారే క్రోంతిగానికి భీతిఁజెంది మందిరము జేరగా నీవు చులుకనగా తీసుకొని వత్తునని నిర్లక్ష్యముగా బల్కుట వింతగానున్నయది.

గరు—[కోపముతో] ఎంతమాటాడితివమ్మా!

క' పలలమును దేగతన్నుకు చులకనగా మింటికెగసి సుడితిరుగు గతిన్
ఖలుఁడగు నాకపిగానిని తలఁచిన త్రుటిలోన గాళ్ల దన్నుక తెత్తున్.

శ్రీకృ—ఓయీ! నీసత్తా నేనెఱుంగుదును గాని దానికేమి తెలియును. కానినీవా కపీంద్రుని యేవంక మీఁద నిటకు బిలుచుకొని వచ్చెదవు.

గరు—ఎద్దియో తామే సెలవొసంగుఁడు.

శ్రీకృ—నీవా వాయుజుని చెంతకేగి "శ్రీకృష్ణ రుక్మిణీ సహితుఁడై ద్వారకా నగరంబున నున్నవాఁడు మిమ్ములను నావెంటఁ దోడ్కొని రావలసినదిగా సెలవైనది" అనివచింపుము.

గరు—చిత్తము.

సత్య—[లేచి] ఆహా! తెలిసినది. మీపక్షపాతము. "చిత్తము శివునిమీఁద భక్తి చెప్పులమీఁద" అనుసామెతగా పైకి బొల్లు బొల్లు

మాటలచే నామీఁదప్రేమ గలగినట్లు వచించుటయే కాని క్రియ యంతయు భీష్మకరాజనందనిపైనయే గదా మనసు ఉత్సవిగ్రహము వలె యేనెందులకు మీచెంతఁ గూరుచుండవలె.

[కోపము నభినయించి నడచుటకు ప్రారంభించును.]

శ్రీకృ—[లేచి] చెలీ! ముందున కొక్కడుగు వైచితివా నాపై యాన. అటునిలుచుండుము. అటులకోపించిన దే నిలువగలనా? [అడు గాజని]

తే. గీ. గరిత నీవాఁడి చూపుల గతిని గన్న
మదను తూపుల కంటెను పదనుగల్గి
హృదయగోళము నందున ముదిత జొచ్చి
తాపమును గూర్చి నాకికి సంతాపమొసఁగె

గరు—(స్వగతమున) ఓహో! యీమెను బతిమాలుటలోనే కాలమంతయు సరిపోవును కాఁబోలు కాక నీమె కెందులకీకోపము.

సత్య—ఆఁ చాలు. ఈబతిమాలుట క్రొత్తలాయేమి?

శ్రీకృ—కోపగించుకొనుట నీకు మాత్రము క్రొత్తలాయేమి?

సత్య—ఆ తెలిసినది. మీబండారము. "మాటలు తేటలుమా యింట మాపటిభోజనముమీయింట" యను రీతిగా సత్యయందను రాగము చూపుట వట్టి వ్యర్థపుమాటలతోనే మీర లుపకారసూన్యులు. పనులు సత్యవల్ల నెఱవేఱవలెను. బాళి రుక్మిణీయెడజూపవలెను. సత్యవల్ల గౌరవము సంపాదించవలెనా? నిత్యము వైదర్భివలలోఁబడి యుండవలెనా? ఒక్కటి యోచింపుఁడు!

ఉ. నరకుఁడు లెక్కసేయక రణాంగణమందున మిమ్ము నొంప నా
తరుణమునందు నేతొడరి తాఁకక యుండిన యాయనీక మే
తెఱఁగున మారునో తమరు తిన్నగ యోచనఁ జేసి యున్న నీ
నెలఁత నను చిన్నబుచ్చుటకు నెంతయు మీమది యిచ్చగించునే

శ్రీకృ—అవును నిశ్చయమే. కాని యిప్పు డెందులకీ క్రోధమునకుఁగారణము.

సత్య—తెలియకున్న మీసేవకునేయడిగి తెలుసుకొనుండు.

శ్రీకృ—ఓయీ! దీని నేమంటవని?

గరు—(నసుకుచు) అయ్యా! మీరేమంటిరి?

సత్య—ఆ నీవా ప్రభు సేవకుఁడవు కావా! నీకు మాత్రము నిజమెక్కడినుండి వచ్చును! "రెండు రెండె కొండప్పా" యను గతిగా మీయిద్దరు సమానులె. నేను వెడలెద. [అని ముందుకు నడుచును.]

శ్రీకృ—చెలీ నీవు కోపించుటకూడా యొకవిధమైన యందమే యేమంటివా?

చ. పెడ మొగమిట్టి పెట్టి చెలి వెన్కకు ద్రిగ్గి గమించునప్పుడీ
నడఁక విలాసమున్ హొయలునాట్యము లాడు పిఱుందు లందువా
ల్జడ పెడబంతు లట్టుగ సల్పెడు గంతుల రంతులందమా
యొడుపు కనంగ నాకదరె యొక్కవిధంబగు చొక్కు నీయెడన్

నేను నీదెస నొనరించిన తప్పునుజెప్పి ప్రసన్నురాలవగుము.

సత్య—దేవా! గ్రుడ్డికన్ను మూసిననేమి తెఱచిన నేమి?

శ్రీకృ—అటుల నెంచినచో నిన్నింతగా బ్రతిమాలుదునా?

సత్య—(వెనుకకు తిరిగి) ద్వారకానగరంబున నెవరి సమేతముగా నుంటిమని వచించితిరి.

శ్రీకృ—(జ్ఞప్తి నభినయించి) ఓహో! రుక్మిణీ సహితమని వచించినందులకా యీయాగ్రహము.

గరు—దేవా! ఆమాట నిశ్చయమే, ఈమె దగ్గఱ యుండగా నామె ప్రసంశ యెత్తనేల?

శ్రీకృ—ఓయీ! ఖగేంద్రా! కపీంద్రుని వద్దకేగి శ్రీకృష్ణుఁడు ద్వారకా నగరంబున సత్యభామా సహితుండై" యున్నవాఁడు. నిన్ను త్వరితముగా రావలసినదిగా నాజ్ఞ యిచ్చిరని చెప్పుము.

గరు—చిత్తమట్లనే. కాని వాఁడా మాట వినక రానిపక్షమున దండనోపాయముగా గొని వచ్చుట కానతియేనా?

సత్య—వేరేమున్నదుగవలెనా!

గరు—మంచిది సెలవు. (అని నిష్క్రమించును)

శ్రీకృ—సత్యా! నీయాగ్రహకాలమందొక వైచిత్రియమును గనిపెట్టితిని

నీవు:—

చ. కనుబొమ ముంచినప్డు శరకాండము వేయఁగఁ జొచ్చెనాపయిన్
మనసిజుఁ డీవు కన్గొని మచ్చిక గొల్పిన యప్పుడూరకే
ఘుణఘుణ నారిక్రొల్చె కనుసైగ యొనర్చిన యప్పుడందువో
ధనువును పాఱవైచెకద తన్వి! యదేమి విచిత్రమో సుమీ.

సత్య—దేవా! అందు విచిత్రమేమి యున్నది. కోపభావముతోనే నెప్పుడయితే కన్బొమలను విఱిచితినో అప్పుడే మీమలొంగను కదాయను నభిప్రాయముతో మారుఁడు మీపై బాణ వర్షమును గురిపింపఁ జొచ్చెను. ఎప్పుడయితే దృష్టిని ప్రసరింపఁజేసితినో అప్పుడు మీకు ప్రసన్నురాలనైతినను భావముతో అనగా గొంత వఱకు లోనైతినికదా యని నారిని మాత్రమే మ్రోగింపఁజొచ్చెను. ఎప్పుడైతే కనుసైగచేసితినో అప్పుడే పూర్తిగా మీకు లొంగిపోతినను భావముతో అనగా నిందు బెట్టుసరి లేదను తలంపుతో ధనువును జాఱవిడిచిన వాఁడు అదియటుండనిండు.

క. బెట్టుసరి లేని కలయిక, వట్టి రసాభాసయి కనుపట్టును నదియే
బెట్టుసరికలిగియుండిన, ఉట్టిపడిన సరసభావ యుక్తముగుండున్.

శ్రీకృ—అందులకయే కాఁబోలు మాటిమాటికి కోపగించుచుందువు.

సత్య—అటులైనకాని మీరు లొంగుబాటునకు రానేరారు.

(అంత తెఱలో)

శ్రీకృష్ణుని రాకకై బలరాముఁడు వేచియున్నవాఁడు. ఆమహనీయుఁడెక్కడ.

శ్రీకృ—చెలీ! మాఅన్నగారిని దర్శించి యామహనీయుని యాగ్రహమునల్లార్చెద.

సత్య—మంచిది. రండు నేను కూడ మీతో గొంతవఱకు వచ్చెద.

(నిష్క్రమింతురు)

(తెరపడును)

ద్వితీయరంగము

ద్వారకానగర ప్రాంతము—కొండలసమూహము.

ప్రవేశము ఆంజనేయుడు.

ఆంజ—ఇక్కడకు రామ బలరామ పరశురాముల దర్శనమైనది. "బల" శబ్దముతో లగించు కొననిమ్ము కొనక పోనిమ్ము కాని యా బలరాముని దర్శనము కేవలము మా రామమూర్తి సాక్షాత్కరించినట్టు గన్పట్టుచున్నయది ఆరాముఁడే యీరాముఁడు కాడు కదా? (ఇంచుక తలపంకించి) ఆ! ఇది వట్టిమాట ఆమహనీయుఁడు త్రేతాయుగమునాటి వాఁడు. ఇయ్యది ద్వాపరము. కాని యింతయుగ భేదమున్నప్పటికి రామ రావణ సంగ్రామము నిన్ననో మొన్ననో జరిగినట్టున్నది. ఎందువల్లననగా:—

సీ. అబ్ధిదాటిన యప్పుడలసిన నెమ్మెయి బ
డలిక యింకను గడగలేదు
అనిలో దశాస్యుని యణగారు గ్రుద్దినచే
యి నొప్పింకను దీయలేదు
సంజీవి కొండకై చదలు ద్రోవను జన్న ప
దముల తీపింక బాయలేదు
అసురులతోఁ బోరు నప్పుడాప్పిన
యట్టిగొంతు నొప్పింకను కుదియలేదు.
తే.గీ. రామ రావణు సంగ్రామ క్రమము కెల్ల
కన్నుగవ కిప్డు డొప్పగా గట్టినట్లు
మొన్న మొనమొన్న జరిగిన తెన్ను దోచె
తలప త్రేతాయుగము కథ ద్వాపరమున.

సరిగ యిప్పటికి లెక్కచూచినచో త్రేతాయుగప్రమాణము పండ్రెండులక్షల తొంబదియారువేల వత్సరములు. ద్వాపర ప్రమాణము ఎన్మిదిలక్షల అరువైయారు వత్సరములు ఆయుగములోఁ గొంత గతించిన పిమ్మట రామరావణసంగ్రామము జరిగినది. నింక ద్వాపరము కొద్దిగా గడచున్నను యుద్ధము ముగిసి యిప్పటి కిరువైలక్షల వత్సరములైయుండు. ఆహా! యెంత విచిత్రము. మొన్న మొన్న జరిగినట్లున్నది. మా రామచంద్రుని దివ్యావతార మెట్లు మరల కనుగొందును. అమ్మహానీయుఁడు పునర్దర్శన మిత్తునన్న సమయము సమీపించుచున్నయది. ఓహో!

మ. రామసద్గుణధామ సుందరరామ హృత్కమలాలయం
బోమహాత్మ నివాసముఁ గొని యొప్పుగా తరి కోరికల్
బ్రేమ మీరగ సల్పుచో నిల వేల్పునైన నయోధ్య శ్రీ
రామ! జానకిరామ! రాఘవరామ గన్పడ కోరెదన్.

(ప్రవేశము గరుడుఁడు కొంతదూరములో)

గరు—(స్వగతమున) ఓహో! వీఁడు చూడగా నొకచిన్నకోఁతి. వీనిని శ్రీకృష్ణుం డడుగు రెండు చెవులను నులిపి మరితీసికొని వెళ్లదను' ఈమాత్రమునకై భయమేల? [సమీపించి] జయము జయము కపిరాజా!

అంజ—(తటాలున చూచి) ఓయీ! నీ వెవ్వడవు,

గరు—నే నెవననిగా గన్పట్టుచుంటిని.

అంజ—రెక్కలుగల పక్షివిగా నుంటివి.

గరు—(తలయూచి) ఆ. అలాగునా! నేను ఖగరాజును.

అంజ—ఎందులకై తా మేతెంచితిరి.

గరు—నిన్నిట నుండి గొనిపోవుటకు.

అంజ—ఎందు నిమిత్తము.

గరు—ఎందులకా? "శ్రీకృష్ణుఁడు సత్యభామాసహితుఁడై ద్వారక యందున్నవాఁడు. అమ్మహానీయుని యానతి చొప్పున నిన్నిట నుండి గొనిపోయెద.

అంజ—శ్రీకృష్ణుఁ డెవ్వఁడు. సత్యభామయెవ్వతె!

గరు—ఓరీ మూర్ఖా ఎంతవఱకు వచ్చినది నీపని? యింతమాట యిదివరకెన్న వారు ముందనబోవు వారలుకూడా యుండరు. నీవొక్కడవే యిప్పటికి కనుపించితివి. ఊ జాగ్రత!

ఉ. అరయఁగ కృష్ణుఁ డెవ్వఁడు మహాసతి సత్యయెవర్తె యంచు నో
ర్వెరుగక ప్రేలెదీవు జగదీశునె యాజగదంబనే ఖలా
తిరుగ జవాబు చెప్పకరుదెంచినచో సరె కాని వారి యు
త్తరువును మీఱినేని బలిదంబుగ నెత్తుకపోదు నిప్డే.

ఆంజ—(స్వగతమున) వీఁడెవఁడో నోటికి వచ్చినట్లు ప్రేలుచున్న వాఁడు వీనికి గూడ గర్వభంగము గావలె. కాని యింకా నమ్రత చూపెద. (ప్రకాశముగా) పక్షిరాజా! అంతతొందరయేల? కొంచము పశమింపుము.

గరు—(స్వగతము) మనమెంత బింకముగా మాటాడిన వీఁడంత లొంగుబాటునకు వచ్చువాఁడు. కావున యింకా నాప్రతాపము చూపి వీనిని దంగుపుచ్చి భయభ్రాంతునిగా నొనర్చిన శునకమువలె నావెనువెంట రాగలఁడు. (ప్రకాశముగా) ఓయీ! వలీముఖా! యేనిమిత్తము వచ్చినవారెవరో నీకై పంపినవారెవరో యెఱుంగుదువా?

చ. గరుడుఁడు పన్నగాశనుఁడు కైటభశత్రుని వాహనుండు వి
ష్కర సముదాయ మంతకును స్వామియతండరుదెంచె పంపువా
డరయగ ఆదివిష్ణు వసురాంతకుఁడాద్యుడటంచెఱుంగు మిం
కెరిగరుదెంచకున్న పయినేమగు నీపనియెంచు మామదిన్.

ఆంజ—(స్వగతమున) వీఁడు నన్నొక అలసునిగా నెంచి విరసముగా వచింపఁ జొచ్చినవాఁడు. ఇంకా కొంతవఱకు వీని ప్రతాపము జూపనిమ్ము (ప్రకాశముగా) మహాత్మా! పక్షిరాజువని యెఱుంగక మన్నించుట మానితిని. అందులకై నాపై నలుక చెందక మీప్రభువగు శ్రీకృష్ణుఁడాదినారాయణమూర్తి యొనర్చిన కృత్యము లేకరు పెట్టుము.

గరు—ఊ. అలాగున దారికిరమ్ము. ఆమహనీయుని చర్యలువినుము

సీ. చనుబాలు త్రాగుట సరియెఱుంగనినాఁడె
పూతనయను దాని పొగరుమాన్చె
నేలపై ప్రాకుట నేర్చి నేర్వనినాఁడె
ధరపైన మద్దుల నొరగఁజేసె

చిట్టి చిట్టడుగులు పెట్టనేరనినాఁడె
అలతృణావర్తుని బిలుకు మార్చె
ముద్దుపల్కులగతి సుద్దెఱుంగనినాఁడె
ఖలు శకటాసురు నిలను గూల్చె

తే. గీ. భళిర! గర్భాష్టమము పాసి పాయకమునె
కంస చాణూర ముష్టిక ఘనుల ద్రెంచె
కృష్ణుఁడనఁగ నెవ్వానిగ నెంచినావొ
అనఘుఁ డవ్యయుఁ డచ్యుతుఁ డభవుఁడెన్న.

ఆంజ—(తెలియనివాని వలె) ఆ ఆటలనా? అయితే గొప్పవాఁడే

గరు—ఓయీ! యిందులకే యద్భుత పడుచుంటివా? ఓకపీశ్వరుఁడా! ఓకోనమస్కా! "ఎద్దునకేమి తెలియు నటుకులరుచి" యను సామెతగా నీకా మహనీయుని, యాపరమపూరుషుని, యాపరాత్పరుని, యాపరంధాముని ప్రభావమేమియెఱుంగుదువు.

సీ. అమర నాయకుఁడల్గి అతివృష్టి కురిపింప
గోవర్ధనము గోట గొన్నవాఁడు
కమలాసనుఁడు కిన్క కార్చిచ్చు పనుపంగ
విడియంబుగతి పుక్కఁబెట్టినాఁడు
మృత్స్నభక్షణకు తల్లి యొగ్గాడ భువనముల్
పదునాల్గు నోటఁగన్పఱచినాఁడు
యమునితోఁ బోరాడి సమసిన సహజుల
తెచ్చి తల్లివ్యథను దీర్చినాఁడు

తే. గీ. అబ్ధిరాజుచే మెప్పొంది యవని బడసి
మించి ద్వారకాపురిని నిర్మించినాఁడు
కృష్ణుఁడనఁగ నెవ్వానిగా నెంచితీవు
అప్రమేయుఁ డమేయుఁ డవ్యయుఁడు సుమ్ము.

ఆంజ — (తలపంకించి) అయిన నవ వచ్చునేమో?

గరు — ఓమూర్ఖుఁడా! నీక్రోతి చేష్టలు పోనిచ్చుకొనవు.

ఉ. భూతిగ జీవకోటికిని ప్రాణము నిల్పెడు వాయువందు సం
భూతుఁడవైన కానగును బుద్ధియు సుద్ధియు నెట్లు వచ్చు పో
క్రోఁతివి, కోఁతి త్రిమ్మరివి, కొమ్మ మెకంబవు కిట్టనోను నా
ధాతను నిన్ను పుట్టి మరుతాత్మజుగా సృజియించి నందుకున్.

ఆంజ — [స్వగతమున] ఓహో! వీఁడు మనలోకువ బాగుగా నెంచినాడు. కానిమ్ము వీనికింతకింత చేసితీరెద. (ప్రకాశముగ) ఖగరాజా! కోపింపకుము. అందఱు తెలిసినవారుందురా.

గరు — (స్వగతమున) చాలామట్టుకు వీని పెంకితనమణిగినది. మనదారికి లొంగినవాఁడె. ఇఁక శ్రీకృష్ణుని వద్దకు మూఁడు నిముసంబులలోఁ గొనిపోవగును. ఇంకా వీడెంతో బలవంతుఁడను కొంటిని భయములేదు. [ప్రకాశముగా] ఓయీ! ఆతఁడసురాంతకుఁడు.

సీ. అఘాసురదైత్యుల కెల్ల బలుఁడంచు నుతిగన్న
వృషభాసురుని వ్రేటు వ్రేసినాడు
మానిసి దిండ్లలో మాయావియైన ప్ర
లంబాసురుని వ్రేటు లాడినాడు
మూఁడు చెర్వుల నీరు ముక్కోటి సురలఁ దాఁ
గించిన ధేనుకుఁ ద్రుంచినాడు
బ్రహ్మ విష్ణులఁగూడ పైకొని ఢీకొన్న
కేశవాఖ్య మునినుగ్గు చేసినాడు
తే. గీ. కాలయవన జరాసంధ గర్వరేఖ
లెంద రెందరినో మడియించినాడు
కృష్ణ బలరాములవతార జిష్ణులంచు
నాడి పరమాత్మలో సంశయంచునెంచు.

ఆంజ — ఆ ఏమిటి! శ్రీకృష్ణుఁడవఁగా నెవ్వఁడో మహానుభావుండును కొంటిని. ఓరీ! మూర్ఖా ఇదివఱకు ఘడియకిందట నన్నుగని వెఱగొంది పిరికి పందవలె పాఱిపోయిన బలరాముని తమ్ముఁడా! "బల" శబ్దమును తొలఁగించు కొనలేక తలవంచుకొనిన బలరాముని ప్రియానుజుఁడా మూర్ఖా! సమరమునకు మగవాఁడవనుచు బయలు వెడలి విముఖుడై వెన్నిచ్చినవాని సోదరుఁడా? అట్టి వాని సేవకుఁడవు నీవు మాత్రము మాతరగతిలో, జేరవా! ఓరీ వాచాటా! పోపో.

మ. బల శబ్దంబును దీయలేక సెయి గల్పన్ లేక నాతోడఁ గ
ల్లలు వ్రాయిచ్చి రచించి మోసములు పాటాడెంగఁదా వాని నే
పలుకన్నీకెటు నోరువచ్చెను పర బ్రహ్మంశజుండంచు నో
పలువా! యీపయిఁ బల్కితే నటుల నిశ్శంకమ్మాసగాఁ దన్నెదన్.

బహుజాగ్రతగా మాటాడుము. ఇదిగో [అని కాలెత్తి చూపుచు] మూర్ఖ

ఉ. మర్దన మెంత బాగుగ సమర్థతతో నొనరింప నౌషధం
బర్థమెయై గుణంబెసఁగు నట్టుల నూరక పిన్న పెద్దనే
యర్థ మెఱుఁగలేక రభివ్యర్థము లాడెడు వాని గట్టిగా
మర్దన చేసినేని గుణమున్గనమై గుణవంతుఁ డౌను గా.

కావున యీసారి నోరెత్తిన మెత్తగ మర్దించి మరిసంపించెద. జాగ్రత జాగ్రత.

గరు — [కోపముతో] ఓరి కోఁతిగా నామోకాలంతలేవు. బాలకులాటలో కాలి బంతినితన్నినరీతి గాదన్నినచో గ్రోసులోఁబడగలవు. చూడుమిదే నాపరాక్రమము. హహా.

శా. కాలన్మాంసము గ్రద్దతన్నుకొని యాకాశంబుపై కొప్పుగా
వీలన్నవ్వుకు బోవుభంగి తులువా వీలన్ నినున్ సుల్వుగా

గాలం దన్నుకొంబోయి కృష్ణుని పదయుగ్మంబందున న్వైతునా
తాలంకుండును మెచ్చ మేలనుచు నా దైత్యారి కొండాడగాన్

[అని మీఁద కలియంబడును]

ఆంజ—[ఆకసమెత్తు పెరిగి] ఓరీ! దుర్మదాంధ!

ఉ. ముక్కునుబట్టి యిట్టునటు ముందుకు వెన్కకు గుంజి పిమ్మటన్
బుక్కలువాయఁగొట్టి మెడపుచ్చుకు నావలకున్ గిరాటువేయు ని
న్నిక్కడ నుండి ద్వారవతి నీప్రభుచెంత పడేటటుల్ ఖలా
దిక్కును కల్గియుండిన నధీశ్వరులొద్దకు బోయి నేడ్వనా.

(అని గరుడుని ముక్కుపట్టుకొని గుంజి రెండు లెంపలు వాయించి) తులువా! అయినదా గర్వభంగము.

గరు—గజగజవణకుచు స్వగతమున అమ్మో! వీఁడెవఁడురా? ఆకసమంతపొడు గెదిగినవాఁడు వీనింజూడ భయమగుచున్న యది. (ప్రకాశముగా) మహాప్రభో! అపరాధము. అపరాధము. క్షమింపుఁడు క్షమింపుఁడు.

ఆంజ—అపరాధము సల్పితినని పాదాక్రాంతుఁడవుకమ్ము.

గరు—చిత్తము అట్లనే (అని పాదములపై వ్రాలును)

ఆంజ—ఊ. సరే లెమ్ము. (అని లేవదీసి) సరే జాగ్రత జాగ్రత

క. అపరాధిని క్షమియింపుము,
నపరాధమొనర్చితంచు నాడెడువానిన్
గృపతోడ, గావుమని మానృపతి రఘూ
ద్వహుఁడు నాన నిన్విడిచితిగా

అందువలన బ్రతికితివి పో పొమ్ము [అని నెట్టితోయును.)

గరు—[తూలి నిలిచి స్వగతమున] బ్రతికితిని యీపూఁటతో నాయంతటి బలవంతులు లేరనే గర్వమడంగినది. (ప్రకాశముగ) దేవా! సెలవొసంగుఁడు.

ఆంజ—మంచిది పద రెండడుగులు నేనుకూడా వచ్చెదను.

[అని యిరువురు నిష్క్రమింతురు.]

[అవనిక జారును]

తృతీయరంగము

[ద్వారకా నగరము—సత్యభామ యొక్క కేళీమందిరము]

[ఒకసోఫాకుర్చీపైఁజారిగిలికూరుచుండ దగ్గరగా సత్యకూర్చొనియుండును]

శ్రీకృ—సత్యా! యింత యాగ్రహమేఁకులకు! దినమునను జాము లేనిమిదైనప్పటికి పండ్రెండు జాములు నీయింటనే యుండుటమా మూలైయుండగా:—

ఉ. పాత్రిరెలుంగకీవు ననుపల్మరు దూషణ చేయుచుంటివా
సాత్రాజితీ! నిను న్విడచి జాంబవతీపతి మిత్రవింద నా
మిత్రతనూజనాగ్నజితి మెల్లుక రుక్మిణి భద్రలక్షణా
క్షేత్రిల నెవ్వరింట కడునేపు వసించుచు నుంటి చెప్పుమా

సత్య—మాటల కేమికొదువ? పిన్ననాఁడు మీయమ్మ ఉగ్గుపాలతోఁగలపిపోసినప్పుడు ఎన్నిసారులు భీష్మక రాజపుత్రిని గారవించి నన్ను న్యూనతపఱచి యుంటిరిపైకిమాత్రము సత్యయందనురాగ వర్తనులై యున్నట్టు వర్తింతురు. అబ్బో:—

ఉ. మాటలు తీపి యిక్కడను మాఱని మక్కువ యక్కడ,మోసకే
రేటుగ నిల్పుటిచ్చుటను నిక్కముగా మదియాస వట్టి స
య్యాటలు నాయెడందు మరునాటలు నామెతో నర్చిపై గనన్
వాటముగాను దెప్పుటలు పల్మరు నేర్చితిరేమి చెప్పుదున్

ఏదియో నేర్చవలెనన్న ముందుగా బొంకు నేర్చవలెననుసామెత మీవల్లనేపుట్టబడినది.

శ్రీకృ—చెలీ! నిశ్చయమే ఇదియంతయు నీయొక్క స్నేహప్రభావమే.

ఉ. మానిని శాస్త్రముందున, సమర్థునిగా నొనరించితీవె, యే
తీరున నెట్లు బొంకునెడ చిన్నగ నుండునొ నేర్పితీవె, యే
సోయగ మాటలాడునెడ చన్వొప్ప కూడునొ నేర్పితివోటి
సారసనేత్రి! ఒజ్జవయి సల్పితి విట్టిప్రభావ పండితిన్

సత్య—నాపాఠము నాకేయప్పగించుచుంటిరా!

శ్రీకృ—అందలి సాదృశ్యమెఱుంగని తక్కువారలకప్పగించిన నేమిలాభము?

సత్య—ఏమీ! ఎప్పుడు మీకన్నులు నాపైనే యుంటవి కాబోలు తక్కువారలను పరిశీలింప రేమి!

శ్రీకృ—తక్కువారలు టక్కులలోను టెక్కులలోను నీకంటె తక్కువవారలే.

సత్య—అవును నిశ్చయమే.

సీ. భీష్మక సుతవట్టి జెలబెంబేలగు,
కాళింది తెలియని గోలగోల
భల్లుకాత్మజ మహా యిల్లాలు వెల్లుల్లి,
నాగ్నజిత్తెన్నగా నంగనాచి
మిత్రవిం దెఱుగదు పాత్రాపాత్రత
లక్షణ కేరిపై కక్షలేదు
రాధ పాపము సద్దు సాదుహసంతను
భద్ర నెంచగ మొద్దు భద్రమరయ

తే. గీ. సత్య యొక్కతె యిందరి చానలందు
మిగుల నెఱజాణ జగజంత తెగువ కాంత
యనెడి యఖ్యాతలు మమవార్ధాంగముందు
వైన నాజన్మ నక్షత్ర ఫలము సుండు

శ్రీకృ—సఖి యింతమందిసుందరాంగులలో నీపేరు ముందుగను వచ్చుటమాత్రము పైపైనున్నదా?

సత్య—ఆ. చాలు చాలు.

(అంత తెఱలో)

శ్రీకృష్ణమూర్తియచ్చట నున్నవాఁడు (కొంచమూరకుండి)సత్యభామా సమేతముగా నచ్చటకూర్చొనియున్న వారనియా వచించుచుంటిరి.

శ్రీకృ—చెలీ! గరుడుని కంఠ స్వరముగా నున్నయది.

సత్య—అయినదో వాయుజుఁడు కూడా వచ్చిన వాఁడే

(ప్రవేశము గరుడుఁడు)

గరు—(ప్రణమిల్లుచు) దేవా! దేవీ! నమస్కారము

శ్రీకృ—స్వస్తి. పక్షిరాజా!

ఉ. కన్నులనుండి హర్ష పులకాంకిత బాష్ప ప్రవాహ ధారచేఁ
బ్రిస్సదనంబుతోఁ దనరు వక్త్రము నేడిటు మారియేలకో
కన్నుల నుండి దుఃఖ భయకంపిత బాష్ప ప్రవాహ ధారచే
ఖిన్న దనంబుతోఁ దనరె జేడుకవక్త్రమిదేమి చెప్పుమా.

సత్య—ఓయీ! ఇదివరలో వచించిన ప్రగల్భము లేమయినవి?

గరు—దేవా! యేమని వచింపను?

మ. అసలే కోఁతికిఁదా యతండు పయి నెలాంకుండు కావించె చె
క్కు సకంబంధుల కక్కసంబు పడితా కాదంబరింద్రావి న

ప్లైసగెన్మె నెఱుంగక కుండె నటమీఁదే నాడనాపల్కులన్
వ్యసనంబయ్యెను తేలు పొడ్చి నటులా పాపాత్ముఁడోప్పారె గా

సత్య—సరే. బాగుగానున్నది. ఆసలేక్రోఁతి. అది కల్లుత్రాగినది దానిపై దేలుకుట్టినకట ఇఁక దాని వికృతి చేతలకు లోటేమిటి యనుసామెత సార్థకము లోనికి తెచ్చివదాయేమి?

శ్రీకృ—ఓయీ! నీవు ముందాతనితో నేమని ప్రస్తావించితివి?

గరు—మీయానతియే నాతనితో వచించితిని. అందుపై తోఁకత్రొక్కిన త్రాచువలె లేచి కృష్ణుఁడెవఁడు సత్యయెవత యని దుర్భాషలాడుచు నేను రానని ఖచితముగా బల్కినవాఁడు.

సత్య—స్వామి సేవకుఁడవైయుండి స్వామినితిరస్కరించినందుల కూరకుంటివా?

గరు—అందుపై నేను కోపించి పైఁబడగా నాతఁడు మంటికి మింటికినొక్కటిగా నెదిగి.

చ. ఎడమ కరంబు నాసఁగొని యేమని బల్కను క్రింకి మీఁదికిన్
వడి వడి గుంజి తక్కుకయి బాగుగ సాఁచి తగిల్చె చెంపపై
దడ దడ పండ్లు రాలుగతి దాళువ పెల్లెడు భంగిపైగ నే
ల్పడునటు త్రోసె దిక్కుగల పట్టున చెప్పక పొమ్మటంచునన్.

సత్య—ఆహా! బలవంతుఁడవగు నిన్నే యాక్రోఁతి గాఁడింత పని చేసినా?

శ్రీకృ—ఓయీ! జరిగినది యేమో జరిగినది. అది "గత జల సేతు బంధనము. అందులకై కుందవలదు. మరల నీవాతని చెంతకేగి" అయోధ్యాపురమున శ్రీరాముడు సీతాసమేతుఁడై భరత లక్ష్మణ శత్రుఘ్నులిరు పార్శ్వములందును కొలువ విభీషణ సుగ్రీవాదులు కైవారములు సలుప సప్త మహాఋషులు స్తవమొనర్ప నిండు కొల్వున నున్నవాఁడు. నిన్ను దర్శనార్థమై రావలసినదిగా నానతి యొసఁగిరని

వచింపుము. ఆతఁడిదివరలో నిన్నెంతగా పరాభవించెనో యిప్పుడంతకంటె వేయింతల సంతోషముతో నిన్ను కౌఁగిలించుకొని గౌరవించును

గరు—[గుండెలు బాదుకొని] మహాత్మా! యింక నన్ను బ్రతుకనీయరా?

చ. సతతము ద్వారకాపురిని సాత్రాజితీ సహితుండవైన న
చ్యుత నిను గూర్చి మీరనుప చొప్పున నిక్కము పల్కినంతనే
ప్రతిఘ మనస్కుఁడై దవుఁడ పల్లగు వేటటు చావఁగొట్టె గా
గతమయినట్టి త్రేతయుగ కార్యము గూర్చి వచింప నమ్మనే.

ఇదివరలో నూఁడెను గతిగా కొట్టిన దంతము లిప్పుడూఁడి భూమిపై రాలునట్టుగా జావఁగొట్టుట నిశ్చయము కావున భక్త వాత్సల్యమును జూపి యీకార్యభారము నాపైనుండి తొలగింప ప్రార్థించెదను. ఆసంగతి యటుండ నిండు.

ఉ. ఆతత భక్తితో మిగుల నాతుకతఁ వెనువెంట నంటి న
న్నాతఁడు రాఘవుండగల చట్టున జూపు మటన్న జూపుకే.
రీతిగ గల్లు రామసివలీముఖనాథు విభీషణాదులన్
ద్రేతవు వర్తనంబగు దెంచుట యెట్టులు ద్వారకంబునన్.

దేవా! ఆటుల జూపకున్న నన్ను బ్రతకనిచ్చునా? నేలను బెట్టి కాలను రాయఁడా? స్వామీ! యింక నన్ను బ్రతుకనిచ్చెడు తలంపు మీకు లేదు కాఁబోలు.

సత్య—ఓయీ! ఆతఁడు రాఘవేంద్రుని చూపుమని వెన్నంటిన తిన్నగా మాయింటికే కొని తెమ్ము. ఆపైన నీమహానీయుఁ డున్నాఁడు. నీవు చల్లగా జారనగును.

శ్రీకృ—ఓయీ భయమునెందక యీసారి కూడా యత్నింపుము నీప్రాణమునకు నాప్రాణమడ్డు వేయుదునని నమ్ముము నిజముగా నీకాపాయము వచ్చిన నన్ను తలంచుము

గరు—చిత్తము ఇదేసెలవు (అని నిష్క్రమించును)

సత్య—దేవా! నిశ్చయముగా నాకపివరుండిట కేతెంచిన రాముడేడి? సీతయేదీ?

శ్రీకృ—ఓసీ! ఇదియా నీయోచన. ఏనే రాముఁడను.

సత్య—అయినచో సీతను నేనే.

శ్రీకృ—నీవు భూమిజ వేషమును దాల్పఁజాలవు.

సత్య—నాకంటె సమర్థు లెవరు?

శ్రీకృ—విదర్భ రాజ తనయ.

సత్య—(లేచి కోపముతో) చాలు చాలు. నిశ్చయమే నేను ధరణీ జాతనుగా నెట్లు మారుదును? అంత చాక చక్యమేది?

సీ. అతిబాల్యమున నాటలాడెడు పదనున
కరమున హరువిల్లు విఱుకలేదు
జనకుని యాజ్ఞమై వనవాసముకేగు
ప్రియునాథు వెన్నంటి వెడలలేదు
ఆపదన్నకునబ్బి పో పొమ్మటంచును
కరమొప్ప మఱదినెగ్గాడ లేదు
ఆకస్మికముగా నవహరించుకు బోవ
దనుజ నాథుని యింట వనరలేదు

తే గీ. ఎంచ బలమేది? తెగువేది యీరసేది?
ఓర్మికి తరమేది? భూమిజ తెఱఁగు దేవ!
అలఘు సత్రాజితి కొక సాహసము తక్క
లేదు వెనుకంజయనునది లేదు మాకు.

అందుల కుదాహరణము. కావలయునంటిరా? నరకాసురుని ఆలములో గెలిచేయుటయే?

శ్రీకృ—ఓసీ! ఒక తుచ్ఛ రక్కసిని యుక్కడించి నందులకే యింతగా నెక్కుపడు చుంటివే. ఆభూజాత బలమును వినుము.

చ. అరయగ లోక కంటకుఁడైయొకట్టి యాదశకంఠు పౌత్రుఁడై
వరలి గుణంబులన్నిటను ప్రబ్బి పితామహుకంటె, కల్గి ము
ష్కరత త్రిలోక కంటకుఁడుగా జరియించు సహస్ర కంఠునిన్
దురమున శుంఠగా సలిపి త్రుంచె ధరిత్రజ, మెచ్చగా సురల్.

ఆసంగతి యెఱుంగుదువో లేదో. ఆగ్రంధమునకే "సహస్ర కంఠ రామాయణము లేక సీతా విజయ మని" నామాంతరము కలదు. అదియేకాని నీవలె:—

చ. వనితరొ పారిజాత ప్రసవంబునకై ధవు మూర్ధ మందునన్
గనరుగ సాచి పుచ్చెడమకాలున దన్నిన రీతి భర్తనిన్
బనిగొని తన్నలేదు బహు బాధలగాధము నందు మున్గినన్
గినక నెఱుంగదాకతన కీర్తి వహించెను సీత ప్రీతమై

సత్య—(ఎగతాళిగా) దేవా! అంతటితో మీయుపన్యాస ధోరణి కట్టిపెట్టుఁడు ఇంక నాయుపన్యాసము వినుండు. పెద్దవారలు చెడ్డవారలు గారు.

ఉ. తక్కువగ నిట్టిపాదమున తన్నిన యంతనె పారిజాతమ
మ్మక్కరో! తెచ్చె కృష్ణుఁడు మహా మహాశూరుఁడు స్వర్గ నాథునే
నుక్కడిగించె నన్ను యశోమొప్పగ దక్కెను మీకు దక్క స
త్యక్కట యంత గర్వియనెఁ డాయపకీర్తియు నాకు దేవరా?

అందువల్లనే "పారిజాతాపహరణ" మను గ్రంధ మొకటి ప్రచురణ మైనది. మీపేరు ప్రతిష్ఠ దానివలననే మరింత హెచ్చయినది.

అనఁగా నావలననీపేరుబయిటకువచ్చినది. అలాగుననే భూమిజ వలన రామాయణమను గ్రంథము వెలువడినది. రామునకు కీర్తివచ్చినది. ఎట్లంటివిరా? జానకీ;—

ఉ. పాయక భర్తతో వెడలఁబోకయుండిన మాయ లేడి నా
ప్యాయత గోరకున్న మరదచ్చటనుండియె పోకయున్నదై
తేయ విభుండు సీతనెటు స్తేయము సేయును జేయకున్న రా
మాయణ గ్రంథమేది? హనుమంతుని పేరుప్రతిష్ఠ లేవొకో.

కావున మేమిరువురము సమానులము. ఆకారణమున జానకీవేషమునకు నేను తగుదును గాని తక్కిన యింతు లెంతమాత్రము తగరు. ఆ యొప్పులకితగరు.

శ్రీకృ—ఏవేషము భూమిజ తెఱగుగా నొప్పుకున్న?

సత్య—ఇంకమిమ్ముల నెప్పుడేవిధమైన కోరిక కోరనేకోరను. ఇఁక నేవిషయమునకు ముందంజ వేయను. తగుదునని ప్రీతి సంగతికి ప్రయత్నపడను. వేయేల? ఏనే భూమిజ వేషము నొప్పించలేక యుండిన నియ్యదియే కథగాఁగొని "సత్యాగర్వభంగ మను" నాటకమొకదానిని ప్రచురింపఁజేయుఁడు.

శ్రీకృ—మంచిది. ఇదియే జ్ఞాపకముంచుకొమ్ము. పద జానకీ వేషమునకు యత్నించుటకు.

సత్య—మంచిది.

(నిష్క్రమింతురు)

(తెఱ వాలును.)

చతుర్థ రంగము.

(ద్వారకాపురముయొక్క బయలు.)

(ప్రవేశము ఆంజనేయులు ముకుళిత హస్తుఁడై చిన్నరూపముతో)

మత్త. రామ! రూపమునందు సుందర రామ నామమె యొప్పగా
రామ! దేహము కాంతి సుందర రామ చామన చాయగా
రామ! భూమిజ భర్త సుందర రామ సద్గుణధామ! ఓ
రామ! దర్శన మిమ్ము సుందర రామ యాఖ్యని వేలుపా!
రామా! రాఘవ రామా! దశరథరామా!

దండకము.

శ్రీరామ రామా! వికర్తాన్వయాంబోధి సోమా! దయాపూర్ణ ధామా! ఖలవ్రాతకుక్షిదండ యామా! అయోధ్యాపురీ సార్వభౌమా మనంబందునీనామమే ధ్యానముం సల్పుచున్నట్టి యీయంజనీపుత్రునైఁ జూపవే ప్రేమ పట్టాభిషేకంబు నందిచ్చి యున్నట్టి యాసద్వరంబిప్పుడీద్వారంబందునం గూర్చ సౌమిత్రి శత్రుఘ్నులు న్నీవలంజామరల్ ఛత్రముల్ పట్టకై కేయసూనుండు కైవారముల్ సల్ప సుగ్రీవుఁడా దైత్యనాథుండు భల్లూకతేజున్ బలేసప్తవాచయ్యముల్ వేద మంత్రంబులన్ పాఠముల్సేయ సీతా మహాలక్ష్మితోఁగూడి సాకేత పట్నంబు నందుండగా దర్శనంబీయగా గోరెదన్ దేవ! భక్తాళినింబ్రోవ నీవేకదా దిక్కు స్వామి! సమస్తే! నమస్తేనమః.

అహా! యెట్టిపగవాఁడైనను సరేయిప్పట్టునమేగుదెంచి మారాముని వృత్తాంతము చెప్పిన వానిని శిరంబు చెక్కలు మూఁకని భుజముపై నిడుకొనకుందునా!

(ప్రవేశము గరుడుఁడు)

గరు—[స్వగతముగ] బ్రతికితిని. ఇంక భయములేదు. ఇప్పుడే కదా రామచంద్రుని వార్తదెల్పిన వానిని మూర్ధంబున బెట్టుకుందునని వచించినవాఁడు (ప్రకాశముగా) కపివర్యా! గరుడుఁడిదే నమస్కరించుచున్నవాఁడు

అంజ—మరలేల వచ్చితివి?

గరు—(వణకుచు) శ్రీరామచంద్రుఁడు సీతామహాదేవితో భరత లక్ష్మణ శత్రుఘ్న సహితుఁడై సుగ్రీవజాంబవంత విభీషణాదులు కొలువ సప్తమహాఋషులు వేదములు పఠింప నయోధ్యాపురమున నున్నవాఁడు మిమ్ములనుగొని రావలసినదని యానతియొసంగుటచే వచ్చితిని.

అంజ—(సంతోషముతో) ఏమిటితండ్రీ! ఏదీ నాయనా? మజ్జనకుఁడు రామచంద్రుఁడే, మాజనని ధరణిజయే! మాయేలికఆర్కనందనుఁడే, వహ్వాయేమినాయదృష్టము నిశ్చయమేనా?

గరు—అనృత మేమైన పలుక బ్రతుకెక్కడిది.

అంజ— ఆ సరే! యిట్టిసంతోషవార్తచెప్పినందులకు శిరంబు మూర్కొనిచెక్కిలిముద్దుగొని కౌఁగిటకుఁదీసికొందునురమ్ము.

గరు—(స్వగతమున) కౌఁగిటబట్టినులిమివేయుఁడుకదా! [ప్రకాశముగా] అయ్యా! భయమగుచున్నది;

అంజ—భయము వలదు

క. ఈవును నేనును దేవుని సేవకులముగాననందు చెలికాండ్రమెగా
గావున మద్దిడు చెక్కిల భావింపుము విందుక్రింద ఖగాధిపతీ
[అని చెక్కిలు ముద్దుగొని] నాయనా! ఖగపతి!

తే.గీ. మధురిపువు తనజగమనే మహలు మధ్య
దీప్తికయి వెల్గు విద్యుతు దీపమనఁగ

మించి కనువారి కనులు మిర్మిట్లుల గొలుప
దివము నడుమను వెలిగొందు దినమణిఁగను

ఇప్పుడు సరిగా రెండు యామములైనది. నేను మధ్యాహ్న సంధ్యావందన ముత్తరసముద్ర తీరమునకేగి నిర్వర్తించుకొని యొకయామములో నరుదెంచెద నీలోగానారాక మజ్జననీజనకులగు సీతారాములకు శృత చెప్పుము.

గరు—మంచిది. (స్వగతము) బ్రతికితిని. [ప్రకాశముగా] సెలవు

[అని నిష్క్రమించును]

అంజ— ఇఁక జాగేఁదులకుఁడుత్తరమహాసముద్రమునకు వెడలెద

(అని రివ్వున మింటికెగయును)

[తెరవాలును)

———

శ్రీ రస్తు.

శుభమస్తు.—అవిఘ్నమస్తు.

గర్వభంగము

అందు

సత్యాగర్వభంగము.

తృతీయాంకము.

ద్వారకాపురము—రుక్మిణీ అంతఃపురము.

(శ్రీకృష్ణుఁడు రుక్మిణి సహితుఁడై యున్నతాసనంబున ప్రవేశించును)

శ్రీకృ—చెలీ! భీష్మకరాజనందని! గరుత్మంతుఁడేమి వచించి వేడలెనో యెఱుఁగుదువు కదా? ఆసంగతిని గూర్చి యత్నింపక నూరకుండుట మన మాపావని యంద విశ్వాసమును జూపినవారము కామా? ఏమంటివా

చ. అతివ్యధనొంద త్రేతను దశానను నింటను నబ్ధిదాటి ని
న్నెతకి మదీయ క్షేమము సవిస్తరమున్ దెలియంగఁజెప్పి ఓ
యతివ త్వదీయ భద్రమెఱుఁగంగను నాకడబల్కి యుర్వర
సతత సుఖాబ్ధిఁదేలునటు సల్పిన వాని నెఱుంగవో చెలీ'

రుక్మి—దేవా! ఏవిటుల సెలవిచ్చుచుంటిరి? యుగభేదము జన్మభేదము కలిగినంతమాత్రమునను మఱచితి ననుకొంటిరా? పూర్వజ్ఞానము లేదనుకొంటిరా ఆగతము తెలియదనుకొంటిరా!

శ్రీకృ— అటులైనచో వానింగూర్చి కొంత శ్రుత పరచుము

రుక్మి—(నవ్వి) అటులైన దేవా వినుండు.

ఉ. వాయుజుఁడంజనీ సుతుఁడు పావని భక్తుఁడు కామ రూపి రా
మాయణ గ్రంథ పాత్రమున మానుగ ముఖ్యుడు రాజ్యభారముం
హాయిగ బూను వేళ మనలాతఁడు దర్శన మింక నొక్క ప
ర్యాయము గోర ద్వాపరమునందున నిత్తునటంచు నాడమే.

శ్రీకృ—చెలీ! అగును. మనము సాకేత పురంబున రాజ్యాభిషేక కాలంబున నేతీరుగా నుంటిమో? నేఁడాతనికి దర్శన మిచ్చు కాలంబునఁగూడ నాయటులనే యుండవలెను కదా? అప్పటి వారిప్పుడెట్లు వత్తురు.

రుక్మి—దేవరకుఁదెలియని సంగతి కలదా? నానోటవినవలెనని తమకు తాత్పర్యము కాఁబోలు వినవినండి.

సీ. రాముఁడేయగు మును లక్ష్మణుండనగ సా
త్యకియగు భరత శత్రుఘ్నయుగము
అక్రూరుఁడౌ కదా యర్కతనూజుండు
కృతవర్మయే పులస్త్య సుతుడుసుండు
కన జాంబవతి తండ్రి మునుజాంబవంతుండె
నవతాలులేద్దురు సప్తఋషులు
ఈద్వారవతియె గానెన్న యోధ్యాపురి
వసుధ యాదవతతి ప్లవగగణము

తే గీ. ఎంచ శ్రీరామ విభుఁడె శ్రీకృష్ణ విభుఁడు
మిగుల సుచరిత్ర సీత రుక్మిణియె సుమ్ము
గాన లోటేమి కల్గింపగాను నేఁడు
నాఁడు పట్టాభిషేకము నాటివరము.

కావున మీరలు త్వరపడుఁడు కపిరాజు సంధ్యానుష్ఠానములు జరిగించుకొని యేతెంచునని కదా ఖగరాజు వచించియున్నవాఁడు

శ్రీకృ—సత్యకొక గర్వమేడ్పించు చున్నయది.

ఉ. తన్ను సురూపమందునను దివ్యను సందున జ్ఞానమందునన్
వన్నెగు విద్యయందమరి ప్రౌఢిమ పల్కులయందు మించు వా
రన్నులమిన్నలందు గన రారన కూడని గర్వభావమై
యున్నది యిప్పుడాగరువ మూఱడు భంగి నొనర్ప గావలెన్

రుక్మి—దేవా! సత్యకు గర్వముగాక మరియెవ్వరి కుండును?

ఉ. శ్రీయుత రేబవల్ గనక స్వర్గమటంచును సత్యయింట నే
హాయిగ గాలమున్ గడుపు టందును, షష్టిగడల్ సమాటలం
దాయపెతోనె పుచ్చుటయు దానను మీఁదగు లోకువెంచి తా
రాయసవర్తియై మిము నలక్ష్యముగాగని గాంచు మమ్ములున్

కావుననిందు దానితప్పేమియు లేదు మొకటమూర్ఖమునకెక్కించుకొని యిప్పుడు దిగమన్నచో దిగునా!

శ్రీకృ—సఖీ! భర్తృప్రేమ చూపించినచో భార్య రాయసవర్తియై మెలఁగవలసినదేనా!

రుక్మి—వారల యొక్క స్వభావమును బట్టి యుండును.

శ్రీకృ—అనఁగా మగవానిని బట్టియా మగువను బట్టియా?

రుక్మి—ఇద్దరి ననుసరించి కూడా యుండును.

శ్రీకృ—అనగా.

రుక్మి—అయినచో విమర్శనగా వచించెద వినండి.

చ. మగఁడు సరాగముల్ జెలిమి మచ్చిక జూపుకొలందికొందరా
మగువ లణంగి వంగిన యమాయకుల చాటున పిండివోలె నిం
పుగ గడుభక్తితో మెలఁగు పొంగుచు కొందరు టింగురంగుగా
వగగను సంచరింతురదె వ్యత్యయమై దనరాలు తాఁగనన్

శ్రీకృ—సరే తెలిసినది. భర్తృప్రేమ సాధ్వికి వినయమును ధూర్తురాలికి పెంకితనమును గూర్చుననియా భావము. నిశ్చయమే.

ఉ. ముద్దుకొనంగ వచ్చు నయమొప్పగజెల్లెను నాలినందునా
ముద్దుల తారతమ్యమును పోల్పగ రాదుగ నెందు జెల్లిచన్
ముద్దుకొనంగ నొక్కకడుపున్ జనియించిన ప్రేమ, భార్యనో
ముద్దుకొనంగ నద్ది వలపున్ జనియించిన ప్రేమ కాదొకో

అటులనే ముద్దనునది యొకఁటేయైనను చెల్లెలియందు వేరుగాను యిల్లాలునందు వేరుగాను వర్తించునటుల పూరుషుఁడు చూపు ప్రేమ సాధ్వియందొక లాగువ జాణయందొక లాగున బరిగణించును

రుక్మి—(ఇటునటుఁజూచి) దేవా! ఏమిటీ వైచిత్ర్యము.

క. తెలి చీరి వెడలి యాటకు,
నరుదెంచెడు తరుణి భంగి యటు ముస్తాబై
హాజరుగ హాసుగ తక్కుచు,
నరుదెంచెడి సత్యవేష మదికను దేవా?

(అని వచ్చుచున్న సత్యను జూపును)

శ్రీకృ—తాను భూమిజ గావలెనను తలంపుతోఁ దాల్చిన వేషము.

(ప్రవేశము సత్య)

సత్య—(స్వగతమున) ఓహో! పెద్ద అక్కయ్యగారిక్కడనే యున్నవారు ఆక్షేపింపకమానరు అయిన నాకేమిభయము. (సధీరా పించి ప్రకాశముగా) దేవా! పట్టమహిషిచెంతను కలదనియా సత్య మాట మఱచితిరి (రుక్మిణితో) అక్కా! అంతేకాదు?

శ్రీకృ—(ఆశ్చర్యమునభినయించి) ఓహో! యిది సత్యయేనా? మాటలధ్వని ననుసరించి సత్యయనుకొంటిని గాని వేషముయొక్క మార్పును బట్టి గ్రహించలేకపోతిని.

రుక్మి—దేవా! మాచెల్లెలి వేషమెట్లున్నది.

శ్రీకృ——వేషమూ గుండి బ్రద్దలగుచున్నయది. (హ్రాకిని జెంచి చేస్తూ) అమ్మయ్యో! జానకివలె లేదుకాని పచ్చి బోగము దానివలె యున్నవి యాపోతు యాహారముగు గనపట్టుచున్నది.

ఉ గండద్వయంబు స్నిగ్ధత జగాజిగ్, కాటుక నైల్యమత్తులం
నిండినప్పై గనిగ్యము, వినీలపు కుంతల కాంతి జగ్గు, కో
దండ యుగంబు మధ్య తళతళ్మను కుంకుమ బొట్టు నిగ్గు నేల్
ఖండిత వాఁడిచూపుల దగద్ధగితంబు కనంగ చిత్రిమా.

ఉ. అచ్చపు పట్టు లుంగిపయి నయ్యరె! యింద్రి ధనస్సు రంగు ల
ట్లచ్చగు పట్టువస్త్రము పయింటగ దాల్చి, జూలు చొక్క పెం
పెచ్చుగ నాని వాల్జడను వేసుకొనంగనె బాల్యజానకీ
మెచ్చున వేషముండు మొగమందము నెందున నొప్పలేదుగా

రుక్మి——దేవా! పాపము కష్టపడియలంకరించుకొనిన మాచెల్లెలను నిట్టె తృణీకరించుచుంటిరి వేషము కేమిలోటు! రూపము మాత్ర ముఖరిత్రిజను బోలలేదు. సత్యా! విలాసార్థముగా సంచరించెడి యుద్యానవనమందలి సౌధరాజమునంగల చిత్రఫలకములలో నొకటి యైన "సీతావిహార" మను చిత్రఫలకమును జూచి యలంకరించుకొంటివి కాంబోలు అయితే పావనికి బాల్య సీతనుగాదు కౌమార సీతను జూపవలె.

శ్రీకృ——మఱచితిని. నిశ్చయమే. జానకికి పదియారవ వత్సరమున బరిణయమైయుండు పదనాలుగేండ్లు వనవాసమైన పిమ్మట రాజ్యాభిషేక మొందియున్నది. అందువలన బాల్య, యౌవనములు దాటి కౌమార దశయై యుండవలె

సత్య——అక్కా! చేతగానివాఁడేమియూ చేసెనన్నటుల వేషభాషలయందు నాకులొక్కయి యుండియు నన్నెగతాళి చేయుచుంటివా!

రుక్మి——అందులకయేకదా శ్రీకృష్ణ భగవానులు కూడా నీకు లోకువయైనవాఁడు అందువల్లనే బుధులు:——

ఉ. వేషము భాషలందు మరి వేషము ముందుగ డంబుచేసిన
భాషయె లేకయున్న సులభంబుగ గేలికి నాస్పదంబగా.
భాషయొకల్లి వేష మరి పాడుగ నుండిన నొక్క పద్ధతా
భాషయు వేషమున్ గలుగు వారల కందరు వశ్యులే కదా

సత్య——అక్కా! నీవువచించినట్లు వేష భాషలు రెండు నాపాలయ్యయి నప్పుడు కౌమార సీతగా మారుటెంత?

రుక్మి——ఆ. అంతల్లా యింతయైనది. ఇఁకనింతల్లాయెంతగునో!

శ్రీకృ——అనఁగా? బాల్యసీత యింతగా యొప్పినదికౌమార సీత గాని యొప్పదనియా భావము.

సత్య——(కోపముతో) కాదన్న నోటనే మరలఅవుననిపించినట్లు మరల మీచేతనే యొప్పించకున్న నన్నీ పేరను బిల్వవద్దు. ఇదె మరల వచ్చెద. (అని నిష్క్రమించును)

శ్రీకృ——సత్యకీసారి బాగుగా దాటియాకులు కట్టవచ్చును.

రుక్మి——అదెంతసేపు.

[అంతలోఅలో]

దేవరవారెచ్చట! (జాంబవతి ప్రవేశించి) అక్కగారితో నిచ్చట యున్నవారు. (సమీపించి) దేవా! నమస్కారము. దేవీ!వందనము.

రుక్మి——స్వస్తి

శ్రీకృ——స్వస్తి! సఖి! ఏయొక్క

చ చిరునవ్వు మోమువైఖరియు, శీఘ్రముగా నిటకేగుటల్ కనన్
సరిగ దలంప నెద్దో సరసంబగు మేల్ సరి క్రొత్తసంగతిన్
గరితరో! నీవలన్ వినుట గల్గునటంచు తలంచి తెద్దియో
త్వరపడి చెప్పుమా మనసు తొందరజెందెను వింట కద్దియున్

జాంబ—(నవ్వుచు) ఉన్న అక్కగారుండనే యున్నారు. ఇక ఆపదలంచినది యనియెద. దేవా! మీకు తొందర లేని దేవిషయము. ఏవిషయము?

ఉ. ఎందున నెవ్వడేవిషయ మేపని యేవ్యవహారమందు మీ
రొందుట ముందు తొందరయొ

శ్రీకృ— ఓవనజేక్షణ! యందువల్లనే
క్రిందయి, నీకు మీందగుట కెందును మాఱుగ నుంటగాక, జి
ద్వ్యండితుడైన నేను క్రియకన్నిట యందున సామాన్యుడైతిగా

రుక్మి—[నవ్వి] చెల్లెలా! ఆయన ప్రత్యుత్తరములో నెంత చమత్కారమున్నదో యోచించితివా! తాను జగత్తుచే స్తుతింపబడిన వాడయ్యు నన్ని పనులయందును సామాన్యుడట. అనగా తానేపనియు చేయుట లేదనియును తటస్థుడనియును వాటియంతట యవే జరుగుచుండునని వేదాంతార్థము ఇంక శృంగార సంబంధమగునర్థము వలయు నేని నీయనుభవమును బట్టి యోచించుకొనుము. ఆయన నీయాటకు తగిన మద్దెలకాడై యగును నీకు నాకును తీసిపోవువాడనుకొంటివా?

జాంబ—అక్కా నీకును నాకే కాదు యీప్రపంచమునకే తీసిపోవువాడు కాడు. అందువల్లనే "అతీతుడు" ని పేరొందినవాడు

శ్రీకృ—చెలీ! మాటల సందున మఱతువను కుంటివా? నీరాకడ తెల్ప కూరకుంటివేమి?

రుక్మి—నేను చెప్పెదవినండి. మీకు భక్తుడును నామెకు జనకుడును నగు భల్లూక నాథుడు వచ్చియున్నవాడు.

శ్రీకృ—సరే అతడు యిప్పుడీనాటకమందొక పాత్రమే కదా? మన కబురుతో నిమిత్తము లేకయే తలపని తలంపుగా నరుదెంచిన వాడు. ఆనందమే. సరే యది యటుండనిమ్ము. చెలీ! పుట్టినింటికి వెడలవలెనన్న అంత తొందరయేమి?

ఉ. జాయక పుంగలే దివిజసౌఖ్యముగా వచనంబులే సుధా
పాయములుగాను దర్శనము నాకము చిక్కినరీతి స్పర్శమో
హాయని మోక్షమందు ప్రియభార్యను దేవతగా దలంచు నా
ప్రేయసు నేతెఱుంగునను వీడరు దెంతురు పుట్టినింటికిన్
అందునుబట్టియే మగువలు తెగువ గల వారందరు.

జాంబ—[రుక్మిణితో] అక్కా! యింగకు జవాబు చెప్పవలసిన దానను నైయున్నాను కావున అనుగ్రహామిమ్ము [శ్రీకృష్ణునితో] ఆర్యపుత్రా! మీమాపలుకులు యథార్థములే! కానున్న—

మ. నవమాసంబులు మోసిమోసి కని యానందంబుతో నెక్కుడే
యవసాదంబును నొందకుండగను పెన్నప్పంబటుల్ పెంచి పెం
చవలన్ జవ్వనియైన ప్రమ్మటొక యయ్యం జేతబెట్టంగ నా
ధవుకున్నట్టి స్వతంత్రి మాకనిన మాతాత్రకేలుండదో

ముందు మీరలు దీనికి సమాధానమొసంగుడు. కష్టపడిపెంచిన తలిదండ్రులకంటె మధ్యవచ్చి పుస్తె మెడవేసినంత మాత్రమున మగడై యువిదపై యధికారము చలాయించుటను మొదలుపెట్టును కదా? అందువల్లనె మగవాడు తెగువ వారందురు.

రుక్మి—దేవా! ఏవిషయమందును మీరలు మాపయి నధికారము చూపనెంతుకు మీరే కాదు ప్రతి పురుషుడు భార్యలట్ల నట్లనే కాని క్రియకు వారలే నణగిపోవుదురు. ఏమంటిరా?

చ. పురుషులమంచు మీరు మొక్క మారెడు కల్గని స్త్రీలకంటె మే
మరయగ పైన నేవిషయమందున నుండగ రాదొకో యటం
చరమరలేక పైకెగసి సల్పతలంపున నట్టహాస మా
ఖరికిని క్రిందియయ్యెవడ గావును తత్తర మత్తదే కదా.

శ్రీకృ—[హృదయమున జెయివైచుకొని] వైదర్భీ! ఎంతపోటు పొడిచితివి? యిందు యోచన చేసినచో నెంత యద్భుతమైనను కలదు. కాని యిదినీస్వానుభవము కాన నట్లంటివి సరే! జాంబవతీ! యిప్పుడీ రాకడయెందులకై

జాంబ—

క. దేవర జనకుని రాకడ,
భావింపఁగ దెలుపుటొకఁటి పైనతఁడిటకున్
రావచ్చునేమొ కనుటకు,
నేనేవచ్చితి తెలిసికొనఁగ నిర్మలచరితా.

శ్రీకృ—సఖీ! నేనేవచ్చి మీజనకుని దర్శించెదను. నీవీలోగా ఖగనాథుని వచనములు కపినాథుని రాకడను గూర్చి మీజనకునకుఁ దెలియ పఱచుము.

జాంబ—చిత్తము. సెలవు. [అని నిష్క్రమించును)

రుక్మి—సఖా! మరల వేషధారియై సత్య యేతెంచుచున్నయది

(స్త్రీవేషము సత్య)

శ్రీకృ—ఉండుటకేమున్నది? జిలుగు బుటేదారు చీరఁ గట్టి బొలామణి రైకను ధరించి ముక్తసరుగ వస్తువులను ధరించుటచే మిగుల నాగరికతగల గరితవలె నుంటివి!

ఉ. కాలున గజ్జలందియలు కంఠమునందున రత్నహారముల్
కేలను హేమకాచతతి కెంపుల బాహుపురుల్ భుజంబులన్
వీలగ గంటలొడ్డణము వీఁగున, ఫాలమునన్ దురాయిన్
దాలుప పెండ్లికాలమున ధాత్రిజ వేషము తీరుగుండెగా
అందువల్ల "కల్యాణసీత" వేష మనవచ్చును.

రుక్మి—దేవా! సత్యముస్తాబు ధాత్రిజ వేషమువలె నున్నది యని పల్కితిరిగాని ధాత్రిజ యనరాదా?

సత్య— చాలుఁజాలు మీగడుసు నుడులు

చ. సరి సరి యెంతొ కష్టపడి జామరజాము నలంకరించుకున్
సరిగ ధరాత్మజట్టుల పసందుగ నచ్చున గుద్దినట్లుగా
నరయగ నేతయారవగ నయ్యది యోచనలేక లేఁతగా
బరిణయ సీతవేషమని పల్కితె సీతని పల్కరాదొకో

శ్రీకృ—అలాగున నలంకృతవైతివిగాని రూపమును మార్చుకొంటివా?

రుక్మి—దేవా! మీప్రేయసిని యట్లు తిరస్కరించుటకు మన మెఱుంగని సంగతియేమున్నది?

ఉ. పాపము పాటుపెన్నొపడి వస్తువులున్నవి లేని కొన్ని యే
కైపుననో తగుల్చుకొని గల్గినదంతియె కాని జానికీ
రూపెటువచ్చు చేఁబడులు రూపుగ కొంతమటన్న యేసతుల్
రూపమటుండు నుండినను రూఢిగ గైకొనుటెట్లు దేవరా!

శ్రీకృ—అవును వస్తువులకువాహనములకెరువున్నది కాని రూపమున కెరవుండునా?

సత్య—ఈదినమున మీరిరువురేకమై నన్నేకుటకు ప్రారంభించిరి. సత్యయత్తవారెటులున్నను పుట్టినింటివారు మిగుల భాగ్యవంతులని యెఱుంగరా? నాకేమి యొకరింటికెరువునకు వెళ్లుట? ఏడు వారముల నగలు కలదానను.

ఉ. కూఁతును నైననేనె కొడుకొప్పుగ నైననునేనె అందుచే
మాతలిదండ్రి యాస్తికిని మానుగ వారసునైతిగాన నా
హేతువుచే మదర్థమున కెంతయు గుంది నపత్ని సత్తకం
బాతతమైన యీర్ష్యగొని ఆడుదురేగతినైన దెప్పగన్

అందుచే మాయక్కగారికి కూడా యీర్ష్య చూపుట సహజమే మీకేల కలుగవలె!

శ్రీకృ — నేనేమంటిని రూప మెరవు రాదంటిని.

రుక్మి — (కోపముతో) ఓసీ! నీవు భాగ్యవంతురాలవైనచో రెండు చేతులతోటి జుట్టుకొనెదవు ఇంకా యెగాదిగా గొన్ని నగలు దిగవేసికొనెదవు. మామాట నీకేల! నీమాత్రము ధనము లేనివారెవరు? నేను విదర్భ దేశాధీశుని పుత్రికను, జాంబవతి యంటివా భల్లూకచక్రవర్తితనూజ, కాళిందినంటివా? సూర్యతనయ ఆతఁడు జగచ్చక్షువు. ఆతఁడు లేకున్న లోకమే లేదు మిత్రవింద అవంతి దేశపు భర్తృపుత్రి, భద్ర కేకయిభూపతికూఁతురు నాగ్నజితి కోసల రాజుకన్యక, లక్షణ మద్రవరేంద్రుని కుమార్తె ఇందులో నెవరు నీకంటె తక్కువ

ఉ. ఆరయ నీసపత్నులు మహాధిప పుత్రిక లెన్న నీవా సం
సారపు బిడ్డవక్క తనచా కెవరింతును? పైకి ముందుగా
మూరెడు త్రుళ్లి, క్రుంగెదవు ముప్పది బారలు క్రిందికిట్టులా
భారము నాటి చర్య తలపంతగు నీమదియందు సోదరీ!

కావున నీకిది క్రొత్తయా యేమి!

సత్య — నీకది క్రొత్త కాదు. నాకది క్రొత్త కాదు. "మంత్రము తక్కువ తుంపరులెక్కువ" యను రీతిగా మాటల పసయే గాని క్రియపస లేదు.

రుక్మి — అనగా నీవు వేసిన వేషము నావల్ల కాదనియా?

సత్య — ఆ నాకు పోలిక లేకపోయినను వేషమైనను కుదిరినది నీవల్లనది కూడా కాదు కదా?

రుక్మి — అవును. నీవలెనే వేషములు వేయుట నావల్ల కాదు.

సత్య — ఓహో! అట్లైన జానకీ యవతారము తాల్చెదవు కాబోలు

రుక్మి — కాకేమిటి?

సత్య — తాల్పలేకపోయిన?

రుక్మి — తాల్చిన?

సత్య — దేవా! యిందుకు మీరేమి వచించెదరు!

శ్రీకృ — నేనేమి పల్కినను పక్షపాతముగా నుండును. నీవే చెప్పుము

సత్య — అట్లయినచో వినుండు.

ఉ. ఆరయ మాఘసారులు ప్రయత్నము మొనర్చుట ముఖ్యమెట్టి వ్యా
పారముగాన నీతడవ బాగుగ ధాత్రిజ యంచు నబ్రమొ
ప్పారెడు భంగి వేషమునవానకయుంటివ రుక్మిణీ పదాం
భోరుహమందు వ్రాలెదను పోలిన నాపదమందు వ్రాలనా

ముమ్మాటికిదియే నాప్రతిన ఇదిగో వెడలుచుంటిని [అని నిష్క్రమించును)

శ్రీకృ — చెలీ! తొందర యెప్పుడు క్రిందునకుఁ ద్రొక్కివేయునుసుమీ.

రుక్మి — నిశ్చయమే. ఇప్పుడెంత తొందరపడితినో అనకంత నణగిపోవును. అంతియె కాదు గర్వభంగము కూడా యగును.

శ్రీకృ — చెలీ! యిదిగో తులసీదళము.

ఉ. ఆరిన సత్య గర్వ మణగారఁగఁ జేసిన యట్లు గాదులా
భారము నాఁడు నన్ దులసి పత్రముచేఁ దులఁదూఁగఁ జేసి ఓ
సారసనేత్ర! యిప్పుడటు సల్పుటకై తులసీదళంబు స
త్కారిణితోడ నోటనిడుకొమ్ము ధరిత్రిజ రూపు దాల్పగాన్

(అని రుక్మిణీహస్తమందుంచును)

రుక్మి — (తీసికొని) దేవా! మహాప్రసాదము (కన్నులకద్దుకొని సమయము వచ్చినప్పుడు దీనిని వాడెదను. అంతవఱకు గుప్తపఱచెదను [అని దాఁచును]

శ్రీకృ—సఖీ! సత్యకింతహంకారమెందులకో యెఱుంగుదువా?

రుక్మి—మిగులాగ్రహమునకు నగ్రగణ్యుండైన విశ్వామిత్రుడే సత్యగా జన్మించుటవలన

శ్రీకృ—నిశ్చయమే రూపము మాత్రమేకాని కోపము మాఱలేదు

(ప్రవేశము సత్య)

సత్య—యీసారి నేనచ్చముగా జానకీమచ్చుగా నుంటినా లేదా!

రుక్మి—నేనేమియు పలుకను. నీప్రియభర్తనే యడుగుము

శ్రీకృ—చెలీ! యిప్పుడు మొదలే చెడినది

ఉ. కచ్చులువోసి కట్టిన చొకాటపు తెల్లనిచీర గాక రా
మచ్చగనుంట, గుత్తపు సమంబగు రైక ధరింపఁజించుకుఁ
వచ్చెడు భంగి చాచికను పట్టుట, వేనలి పట్టుకుచ్చులిం
కెచ్చినితంబ యుగ్మమున నృత్యముసేయుట జూడ యెంతో నా
కచ్చెరువయ్యె నెవ్వరు కులాంగన వేషమటంచు నెంచరా

కానీ యింతవింత వేషము నాచెంత నెప్పుడును వేసియుండలేదు కదా! ఆహా చెలీ!

సీ. ముంగర వజ్రాలకంగు మోమున నాడ
కెంపు ముద్దుల కాంతి చెంపలంట
పవడ ముత్యపు సరుల్ హావణింప నెదపైన
నీలపుం గరములు వ్రేలఁ గ్రాల
వైడూర్య వంకీలు ప్రభ బాహువుల నొప్ప
పదముల కడియాలు పచ్చలలర
గోమేధికపు తురా కులుకాడ శిరమున
పుష్యపు చేర్చుక్క పొల్పెసంగ

తే. గీ. ధౌతవస్త్రములో నుండి ధగ ధగనుచు
స్వర్ణయుతమైన మైచాయ ప్రతిఫలింప
కనక నవరత్న మిళిత సంఘటితమైన
ప్రతిమ గతి కనుపట్టెదో యతివ నీవు.

నిజముగా నిన్ను చూచి యొక ప్రతిమగా భావించితిని. సఖీ! వేషమైతే జగన్మోహనాకారముగా నున్నదేకాని ధరణీజాత రూపమెందును లేదు. వేషమునలే యొప్పలేదు. ఇదివఱకేనయము కొంత కాకున్న. కొంతమైనను పరిపోయినది ఇప్పుడసలే చెడినది.

రుక్మి—(హాస్యపూర్వకముతో) చెల్లెలా! సత్యరత్నమా! వింటివి కదా?

ఉ. కాంతన్నృపాలురం గెలిచి కావ్యగ గ్రీవ్వను భూషణాళి సా
మంతుని వోలె తెచ్చి బహుమానము లిచ్చిన కూర్మిభర్త నీ
యంతిపురంబె కాచుకొని యారెకుఁజట్టు చరించు నీమనో
కాంతుఁడు, నీప్రియుండు చెలిఁ గాదె వచింపఁగ నేమనందుగా

అమహాసియుఁడె ప్రాకు నీకుఁకుము వాఁడె కదా? ఎందువల్ల నంటివా?

చ. తరుణిరో! పారిజాతముకుఁ దన్నులు తిన్న ధవుండు, పాదముల్
వరఁగుగ నొత్తినట్టి ప్రియభర్త, సరాగముతోడ నీప్రతి
జ్ఞరయుగఁ జెల్లఁజేసె దొడయుం, దతిప్రేమను భక్తియుక్తితో
తలుచుగ నుండు నిచ్చలి యతఁడె కదా వచియించె సోదరీ

ఇంక నేవచించు టెందులకు. మధ్యవర్తులచేఁ జెప్పించు టెందులకు? చేతగాని కవి తనభావములను వ్యక్తత చేయులేక నవకతవకగా వ్రాసెడి వ్యాసమువలె నీవేషమొప్పినది.

(అంత తెరలో)

ఓయీ? రక్షోరాజా! వజ్రనీ జనకులగు సీతా[illegible]ము తెచ్చుట యున్నవారలు చూపవేమి! నాహృదయము మారట చెందుచున్నయది.

శ్రీకృ—[భయము నభినయించి] చెలీ! సత్యా! ఇంతియేనా నీడాంబీకము. నీవు తప్పక భూమిజ క్రింద మారగలవని తలంచి సమ్మానంబులను గొంప ముందునకు తెచ్చితివే. ఇదియేమి పాపము వాయుజుఁ డరుదెంచుచున్నవాఁడు. మిగుల కోపి. సీతారాముల దర్శనము కాకయున్న మనపై మండిపడఁగలఁడు. కావున త్వరితముగా అనగా యిక్కడున్నట్టుగా నొకచిటికలో సీతవై రావలెను.

సత్య—దేవా! మీకు వేయి మాయక్కకు పదివేలు నమస్కారములు నన్ను బాధింపకుఁడు

ఉ. ఇంతను మించి వేషమును నేను ధరింపఁగఁజాల రామ భూ
కాంతుని వేష మచ్యుతుఁడు కాంత ధరాత్మజ వేషమీవు దృ
ష్టాంతముగా గనంబఱచి చక్షుల పర్వము సేయఁగోరెద
భ్యంతరమేమి లేదు నను నాడక నంజలి గొంచు నిర్వరుల్
[ఇదే వేనవేలు నమస్కారములు]

రుక్మి—సత్యా! నీవు నిష్కల్మషురాల వగుటచే నీయెడ బ్రసన్నురాలనైతిని యిదే నాదెస విలోకించుము. [అని తులసీదళమును చూపి] చెల్లెలా మఱచితివా!

ఉ. నారదమౌనివర్యునకు నాథుని దానమొసంగగా "దులా
భారము" నెండిగ్రంథమును ప్రిబ్బగజేసెనునాఁడు, చెల్వనే
డాతయ "గర్వభంగను" ను నద్భుత పాత్రము వెల్వరించెదా
భారము నొందె యీతులసి పత్రము చిత్రముగాంచు మిత్తఱిన్

(అని నోట వైచుకొనఁగా భూమిలోనికి దిగిపోవుటయు వెంటనే యంతరిక్షమున జానకీ రూపముతోఁ బ్రవేశించుటయు జరుగును)

శ్రీకృ—నెచ్చెలీ! [పైకిజూపి] అల్లదే జానకిని విలోకించుము.

సత్య—[పైకిజూచి ఆశ్చర్యముతో] ఆహా యేమినాపూర్వ పుణ్యము, అక్కరా! నాజన్మసాఫల్యము, అమారె! నాభాగ్యము. నేఁడు కదా ధన్యనైతిని.

ఉ. అప్ప! జాపాలు నైకొను మహాత్వమెఱుంగక జేసినట్టి నా
తప్పును సైచి, యీవె జగదంబవు లక్ష్మివి కాకయున్న నీ
విప్పగిది న్మహీజగను నిట్టు సురూపము దాల్చునట్టు నే
నొప్పగ ధన్యనైతి గద యుర్విజ దర్శన మబ్బె యక్కటన్

కానిమ్ము మొకటనే నిష్ఠురమాడినను పిదపనదియే శుభసూచకముగా బరిణమించినది [శ్రీకృష్ణుని జూచి] దేవా! మాయక్క సీతగా మారినట్లు తాము శ్రీరామునిగా మారి నేత్రోత్సవం బొనరింప వేడెద.

శ్రీకృ—మంచిది. ఇదిగో యీతులసీ తావళము వీక్షింపుము. నీవు తులసీప్రభావ మెఱుంగవు దాని మహిమం బాకర్ణింపుము.

సీ. ప్రాణవాయు వెసంగి ప్రాణంబునకు హాయి
కలిగించి ముక్తి మిచ్చు తులసివనము
వెలలేని రుచిగొల్పి తొలగించి రోగముల్
తులలేని సుఖమిచ్చు తులసితీర్థ
మలఘు మార్గమునందు తలకొన పుణ్యంబు
తొడరంచి రక్షించు తులసి దళము
శాశ్వతకైవల్య సంపాద్యమున కెన్న
నలరు సోపానపంక్తి తులసి మాల

తే. గీ. తరుగని సిరిసంపదలకు తానకంబు
సలుప లక్ష్మిని నెలకొల్పు తులసి కోట
వలయు కోర్కెలు నొనగూర్చు పట్టునందు
పొలుచు వెలి మ్రాను క్రింద నాతులసి మ్రాను.

అట్టి మహామహిమంబుగల తులసి మ్రాకుచే నేర్పడిన తావళమును ధరించి శ్రీరామచంద్రునిగా మారెదను. ఇదిగో వీక్షించుము. [అని తులసి తావళము కంఠమున ధరించగానే భూమిలోనికి క్రుంగి యంతరిక్షమున శ్రీరామాకృతితో సీత ప్రక్కను కూర్చొని యుండును

సత్య—(పైకి వీక్షించి) ఆహా! శ్రీకృష్ణా! దేవకీనందనా! ఎంత మూఢురాలను?

ఉ. ఈవును నావలెన్ నరుఁడవే యని యెంచి యనేక నేరముల్
దేవర! మీయెడన్ సలిపితన్ గన లేకను కంటి నిప్పుడున్
గేవల మక్షరుండజిత కేశవుఁ డచ్యుతుఁ డద్వితీయ సం
భావన తేజ రూపముగు బ్రహ్మము నీవె యటంచు చెలంగితిన్

[దోసిలొగ్గి] మహాత్మా! ఎఱుంగక చేసిన నాయపరాధములను నెఱింగి పశ్చాత్తాపము నొందినందులకు నన్ను క్షమింపఁగోరెదను. ఆహా! సీతారాముల దర్శన మబ్బుటకు నేనెంత ధన్యాత్మురాలనో కదా? ఇఁక నాకు జన్మరాహిత్యమే.

మ. సృష్టి కెంచఁగ బ్రహ్మవై స్థితి కెన్న విష్ణువవై, లయిం
పష్టమూర్తి వెయైన దేవ మయాకృతంబగు పుణ్యమే
అష్టకష్టము లొందని నిద్దుర యన్న మన్నది లేకయే
వృష్టిచేసిన చిక్కనట్టి త్రిమూర్తి బ్రహ్మము చిక్కెఁగా.

హే దేవాదిదేవా! అధ్యాత్మా!

శా. నిత్యానిత్య వివేక శూన్యులు సదా నిత్యంబె సంసార మం
చత్యానందముతో మహాపదవదే యంచందు లోమున్నుచున్
నిత్యంబైన పరాత్పరున్ గొలిచి సాన్నిధ్యంబు నొందంగ లే
రత్యర్థంబగు కష్టమొందు ధన దారాపుత్ర మోహాత్ములై

హే మహాత్మా! సచ్చిదానందా!

శా. సర్వంమిథ్య యటంచు నెంచకయె యజ్ఞానంబుచే మత్తులై
గర్వాంధంబున కూలి మిట్టిపడి విజ్ఞాతంబునై సట్టి యా
సర్వజ్ఞున్, సగుణాత్మునిన్, గుణిని ప్రజ్ఞానంబుచే గాంచ లే
కుర్విం జచ్చుచు పుట్టుచున్ జనుఁడహో యూఁగాడు దుఃఖాబ్ధిలోన్

ఇప్పుడీ సంసారముకెల్ల. ఈజన్మము నిరర్థసార్థకము. పుత్రుఁ డెవఁడు, పుత్రికయెవతె? భర్త ఎవడు? భార్యయెవతె యెవరికెవారె?

యెవరి సుకృత దుష్కృతములు వారినే కట్టికుడుపును. ఆహా! నాటకశాలలో వేషధారి తన పాత్రముయొక్క ప్రవర్తనము ముగియగానే నిష్క్రమించినటుల మనుజుఁడు ప్రపంచమనే నాటకశాలలో తాను జేయవలసిన కృత్యములన్నియు ముగియగానే గతించును. హే సీతా! సుగుణోపేత! నీవే యాదిశక్తివి ఈప్రపంచమంతయు శక్తిమయమై యున్నది. త్రిమూర్త్యాత్మక స్వరూపమందు బ్రహ్మవిష్ణు మహేశ్వరులు కలిసి యుండినటుల శక్తిరూపముగు నీయందు సరస్వతి శ్రీసతి పార్వతి యను మూఁడు రూపములు కలవు నీవు జ్ఞానయిచ్ఛా క్రియాశక్తివై యీప్రపంచమును నిండి జీవకోటిని తోలుబొమ్మలుగతిగా నాడించెదవు. అంతయెగాక ఉత్సాహ ప్రభుత్వ మంత్రశక్తులలో మంచి యనేక ధర్మములు తటస్థముగా నుండి యొనరింపఁజేతువు. వేయేల? శక్తి సద్భావమునకు లోనయి పరబ్రహ్మమూర్తి గూడా సంచరింప [illegible] గతియేమి? ఆహా! తల్లి! గుణముల పాల్వెల్లి!

మత్త. శక్తిరూపము దాల్చి సత్వరజ [illegible] గా గుణవర్తివై
శక్తితో నిల జీవకోటిని జ్ఞాన [illegible] కాము [illegible]ముల్
భుక్తినొందఁగఁజేసి దుఃఖప్రమోద వార్థిని నా [illegible]
రక్తిగా నొనరింతువో భువి రంగ నాటక శాలలోన్

హా సీతారాములారా! యీదాసిని యీపాపురాలను యీనీచ మానిసిని మీపదారవిందంబులయందు జేర్పుఁడు. మోక్షమిప్పింపుఁడు. మీయందలి భక్తి పరవశముచే నాశరీర మునకేమియు తెలియుట లేదు. హా రఘురామ! హా జానకీరామ! హా సాకేతరామ! హా కౌసల్యారామ! హా దశరథరామ రక్షింపుము దరికిఁ జేర్పుము, సాకుము ప్రోవుము కావుము. [అని మూర్ఛ వోవును)

[తెరవాలును]

శ్రీరస్తు.

శుభమస్తు — అవిఘ్నమస్తు

గర్వభంగము

అందు

ఆంజనేయ గర్వభంగము

చతుర్థాంకము

(అయోధ్యగామారిన ద్వారక దశరథుని మందిరముగామారిన వసుదేవుని మందిరము యొక్క ముంగలి హాలు)

[ప్రవేశము ఆంజనేయులు.]

ఆంజ—(అతిసంతోషముతో) ఆహా! ఏమీ యీసుదినము! ఆహా! ఏమీ నాభాగ్యము. ఆహా! ఎంతకాలమునకు గంటిని దశరథేశ్వరుని మందిరము!

ఉ. రామవిభుండు భూమిజయు రాజ్యపదంబు గ్రహించునప్డు నే
భీమపరాక్రమ విక్రమ విభీషణుఁ డర్కజు జాంబవంత సం
గ్రామ ధురంధరుండు రణకౌశలురైన సుషేణ నీలురా
గ్రామణులొప్ప దైత్య కపికాండముతో నలనాఁడు గంటిగా

ఆహా! అప్పటికిప్పటికి మార్పేమియు గానరాదే. (ఇటునటుఁ జూచి) ఇది దశరథునియొక్క సభామండపముయొక్క ముంగలిహాలు అప్పటి చిత్రపటములే యిప్పటికిని చెక్కుచెదరక సరిక్రొత్తపటముల వలెనే యున్నవికదా ఏమీ!

చ. ప్రజల మనంబు రంజిలు స్వభావపుచేతల చేతనొప్పెడా
అజమహారాజు నాదశరథాధిపుఁడమ్మహాభార్యలాతనీ
రజసఖు వంశరత్నముల రాజిత చిత్రపటంబు లెన్నొ న
క్కజమొనరించు చూపరుల కక్కట నాటికి నేఁడు గంటిగా

[అని కొంచెము ముందుగా నడచి] ఆహా! యీచిత్రపటమేమిటియో యనుకొంటిని ఇదియా?

చ. వరగుణుఁడైన రాము వనవాసము గంపుట కైక, యెంచ మం
థర చెడుబోధ హేతువని ధాత్రికి గూలఁగఁ ద్రోసి కట్టిగా
నురమున గూరుచుండి కడునుగ్రత ఖడ్గమునెత్తి పొడ్చెడా
నెలవున నున్న నాభరతు విగ్రహ మప్పటి కిప్డు గంటిగా

ఆహా! యీతఁడచ్చము గామా రామచంద్రునిమచ్చుబోలియున్నవాఁడు [కొంచెముముందుగానడచి] ఓహో! వీరలెవరో యనుకుంటిని.

ఉ. ప్రేమను దండ్రిమాట నెరవేర్పుటకై వనికేగుచో నదిన్
గోముగ దాఁటనోడ నయిగూర్చొని యుండిన రాము బాహుపై
మోము కరంబు లానుకొని భూమిజ ప్రక్కను లక్ష్మణుండవా
మమున గూరుచుండ నడుపన్ గుహుఁడోడను గంటి క్రొత్తగాన్

కానీ యీచిత్రపటము రాముని కృతాభిషేకమునాటికి లేదు పిమ్మటవ్రాసినదై యుండవలెను. [కొంచెము ముందునకు నడచి] ఓహో! ఇదియా "మాయకురంగము" ఓరి! మారీచా! దుష్టరాక్షసా! నీవేష మద్భుతముగా నున్నయది.

ఉ. చంగున చరగుప్రేళ్లులను చట్టిటు చూచుచు మేఁతమేసెడా
భంగిని సాచుచట్టునిలపైకెని, డెక్కలచేత కంఠమున్
రంగుగ గోకుకొంచును హారంగును భూమిజ పొందులాగు ముం
దంగుగ నాపు పైడిమెగ మద్భుత చిత్రము గంటి నెందియున్

బలే! యీచిత్రకారుఁడెవఁడో నేర్పరికాఁడే అతి స్వభావసిద్ధముగా లేఖిని చిత్రించియున్నవాఁడు [కొంచెము ముందుకేగి] ఓహో! యిదియేమో యనుకొంటిని. ఈచిత్ర ప్రతిమ "సీతాపహరణము" కాదా! భళిరా!

ఉ. అక్కట శుద్ధశ్రోత్రియుని యంగుగ వేషముతాల్చి, బిచ్చమం
చక్కఱవెట్టి వింశతి భుజంబులు పంక్తిముఖంబు లట్టె జా
పక్కజమొంది మూర్ఛఁగొన నాయెడ ధాత్రిజ తోటి పెల్లగా
గ్రక్కున నెత్తి తేరునిడి రావణుఁడేగెడు చిత్ర మిద్దియా

సరే సుగ్రీవునితోఁ జెల్మి మొదలు వాలి సంహారణంబు వారధి బంధనము అంగదు రాయభారము విభీషణు శరణము మేఘనాథునివధ రావణకుంభకర్ణులమరణమూదిగా గల చిత్ర ఫలకము లింకనేవీక్షించుట కవసరములేదు ఎందుచేతననగా నవియన్నియు నానేత్రంబుల యెదుటనే జరిగినవి అంతియె కాదు నావల్లనె జరిగెనని కూడా చెప్పగలను నేను రామ లక్ష్మణ భరత శత్రుఘ్న కుమారులను పిన్ననాఁడు గాంచితిని వారల చిత్రపటమిప్పుడొక సారి ప్రియమార నయనపర్వముగా వీక్షించవలె. [కొంచెము ముంగలకు నడచి] ఆహా! యీపెద్ద పటమే వారల ప్రతి బింబ స్వరూపములు కలది.

సీ. కుసుమ ధన్వునిరూపు కుశలవుల్ వీరెగ,
    రాఘవేశ్వరునిగా రాముసుతులు
చంద్రునేలు మొగంబు చంద్రకేతాంగదుల్,
    లక్ష్మణు ననుఁగుబాలకులు కారె?
నిష్కల్మష మతులు పుష్కరతాక్షులు,
    భరతుని నెయ్యంపు పాపలే యగు
శత్రు సంహారులౌ శత్రుఘాతి సుబాహులు,
    లె నఘశత్రుఘ్నుని తనయులగును

తే. గీ. అచ్చముగ వీరు జనకుల మచ్చువోలె
ప్రబలుటయు నందనీ చిత్రపటమునిూఁద
ప్రతిమ క్రిందను నామముల్ వ్రాయఁబడుట
బట్టి యూహింప గలిగితి నిట్టె నేను.

(క్రిందికిచూచి) యీచిత్రము లెంతరమణీయముగానున్నవో అంతకు వేయింతలు రమణీయముగా నీమహలుయొక్క నేల కన్పట్టుచున్నయది.

ఉ. అచ్చముగా నొకేసరిగ నంగళ మొత్తగు పచ్చబైలు నం
దచ్చట నచ్చటన్మరయు నట్టి మెఱుంగుఁడు పుర్వులట్లుగా
బచ్చల రాలపైఁ బొడుగ బద్ద విడూరపు రత్నకాంతి య
మ్మచ్చుగ నుంటగాక నొక మాదిరి తివాసిగ గానుపించెడున్

ఇఁక వీఁటన్నిటితో నాకుపనిలేదు. మా రామచంద్రుని దర్శనముకావలెను. ఏనానంద సముద్రములో నోలలాడవలెను. హా రామా! సుగుణాంబుధిసోమ! ఓసార్వభౌమా ఏదీమహాత్మ్యదర్శనము. (అని ధ్యానించుచు నిలువంబడును.) (గొప్ప ధ్వని వినఁబడగానె అంత లేచిపోవును శ్రీరామ రూపధారియగు శ్రీకృష్ణుఁడు పాదుకలపైఁ బచారు చేయుచుండును)

అంజ—(ఉలిక్కిపడి నేత్రములు విప్పిచూచి) ఆహా మా రామచంద్రమూర్తి దర్శనమెన్నాళ్లకు కంటిని.

మంగళమహాశ్రీవృత్తము.

రామ! రఘురామ! జయరామ! గుణధామ! యభిరామ!
కవిసంతతికిసోమా!
నీమహిమ లెన్నగ ఫణీశ గిరిజేశ
ధరణీశయ మరేశ విధికైన

స్నేమియును శక్యమన నెట్టిదియో
కానుపడదేవనగ నెంతగొని యాడం
నీమహిని జీవగణమెల్ల సృజియించి స్థితి
నింపగలయింపం బతివీవే
దేవాదిదేవా! అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా!
ఆది మధ్యాంతరహిత! నీ
కృత్యములత్యద్భుతములు!
నీచేష్టలమోఘములు. మహాత్మా!

ఉ. అంతము లేనినంతముల నంతముగా సృజియించి వానిగ
ల్పాంతము జేసి క్షీరనిధియందున పోవట పత్రశాయివై
కొంతవడిన్ గతింప వెనుకొయ్యన నంతము లేనినంతలో
కాంతములన్ సృజించి ప్రళయాంతమొనర్తువదేమి చిత్రమో

(అని శ్రీరాముని పాదములపైబడును)

శ్రీరా—(లేవనెత్తి) ఆంజనేయా! క్షేమమా

ఆంజ—చిత్తము. తాము:—

ఉ. కారణమింత లేకయె యకారణమున్ మమ పూర్వపుణ్య సం
స్కారము బట్టి రాజ్యరమ గాంచెడి కాలము నందు నీకు దు
ర్వారపు మిత్తి లేదనుట బట్టియె జీకును లేక కేవలం
దేరుచునున్నవాడ తమ దివ్య వరప్రభవాతి శక్తి చేన్

శ్రీరా—ఓయీ! కారణమైన ప్రేమయే నీయెడల మాకు గలదు ఏమంటివా?

ఉ. వాయుజ నీదు సాహసమవారణ శక్తి విచిత్రయుక్తి ఆ
ప్యాయపు భక్తి వ్యక్తమివి యున్నియు మిక్కిలి రక్తి నిచ్చి రా
మాయణ గ్రంథ రాజమున కందములైన ననేక లంక్రియల్
తోయముగాను భేదపడి తోషము గూర్చును విన్నవారికిన్

అందుచే నీవు లేకున్న రామాయణ గ్రంథమే లేదు. ఒకవేళ యుండినను రక్తిగా నుండదని నాభావము

ఆంజ—దేవా! యిదియంతయు తమయొక్క యనుగ్రహమే

శ్రీరా—(పరిహాసము చేయుచు) పావనీ! నీనివాసమెచ్చట?

ఆంజ—దేవా! ఆదిదేవా!

ఉ. ఉత్తమమై నివాసమున కొప్పుచు కన్నుల పండువై సదా
నుత్తమ గాలి వీచును సుఖోత్తమమై మదికెంతొ హాయి గా
దుత్తర సంద్రతీరమున నొప్పగ నేతప మాచరింతుగా
నుత్తర లోకమొందం బురుషోత్తమ నిన్నె మదిన్ జపించెదన్

శ్రీరా—నాభక్తుడవగు నీకు నరకముండునా?

ఆంజ—చిత్తమట్లనే.

శ్రీరా—ఓయీ! దశగ్రీవుని ద్రుంచిన పిమ్మట నీకు నేనిడిన యానతి జ్ఞాపకమున్నదా?

ఆంజ—చిత్తము లేకనేమి?

ఉ. ఆతని పక్షమందున దశాస్యు శ్మశానమతండు జీవియై
ఘోరపు వర్తనంబున నఘోరముగా బ్రజలన్ వధించి సం
సారుల గొంపగూల్చు వ్యభిచారుడు గావున గొప్ప ద్రోహుడు కా
డారక యుండునట్లు వయిచందువనంచు ననుజ్ఞ నీయరే.

విభాయాజ్ఞాను సారముగా ప్రతివత్సరము సంక్రాంతికి గొప్ప మార్గమున నొకదానిని గొనిపోయి, దశాస్య శ్మశానమున వైచి విభీషణుని దర్శించి యాతనితో నాప్రొద్దుగడపి మరునాడు కిష్కింధకేతెంచి సుగ్రీవ యంగదాది వానర చయముతో కాలము పుచ్చి మరునాడు మరల యుత్తర సముద్రమునకు జేరెదను. ఇటుల ప్రతిపత్సరము వాడుకయై యున్నయది. కాని దేవా!

ఉ. ఆదరమైన ప్రేమమున హస్తమునందున హేమ పాత్రినా
మోదముతో ధరించి కచపూగముపీడ, పయింటజార, మేన్

స్వేదము గ్రమ్మ నశ్రుల ప్రవృత్తి స్రవింప. జలంబు నెత్తి మం
డోదరి శద్దు భర్తృచితి నూల్కొని యారిన జీవికానగున్.

పాపమామె యవస్థ చూచిన యప్పుడెల్లను చాలా విచారము
గా నుండును కాని లోకకంటకుఁడగు దశకంఠుని గుణంబులు తలంచిన
నంతలో నహంకార ముదయించును.

శ్రీరా—విభీషణుఁడెన్నఁడైనా నన్ను స్మరించునా?

ఆంజ—దేవా! ఎంతమాట సెలవిచ్చితిరి? రాజ్యభిక్ష పెట్టినవా
రలు తామగుటవలన నాతఁడెట్లు మఱచును?

ఉ. సీతులు ప్రీతివల్క, నవనీతుఁడు రావణుఁ డట్టివెల్ల పె
న్ఖ్యాతులుగా తలంచి కడు పూనికఁ దన్నిన దన్నుతోఁటి మీ
యాఁతను జేరి మిమ్ము నొక నూఁతగ జేకొని పొందినట్టి సం
ప్రీతగు లాభవిస్మృతి విభీషణుఁ డెన్నటికైన చెందునే.

ఆతఁడుదయంబునవే లేచి స్నాన సంధ్యానుష్ఠానములు ముగిం
చుకొని తన సౌధరాజమున కెదురుగా నిర్మింపఁబడియున్న "శ్రీసీతా
రామ" కోవెలకేతెంచి ముందుగా మిమ్ముల నర్చించి పిమ్మట మీచే
స్థాపింపఁబడిన "రామలింగేశ్వరస్వామి" ని పూజించుటకై రామేశ్వర
మునకేగి యటనుండి లంక కరుదెంచి తన యగ్రజునివలెనే సహస్ర
లింగార్చన గావించి రెండుయామములకు భుజించును. పిమ్మట రెండు
మూఁడుగడియలు విశ్రాంతి జెంది తరువాత రాజకీయ వ్యవహారము
లను జక్కపెట్టుకొని సాయంకాల భోజనానంతరమున పురాణ కాల
క్షేపము జరిపి పిమ్మట శయనించును. కాని దేవా! సంక్రాంతినెల
ప్రారంభించినదే మొదలు నారాకకై యాతఁడు వేచియుండు. నన్ను
గన్నదినమున నాతని సంతోషమేమని వచింతును. ఎంతసేపు మిమ్ముల
నుగూర్చియే ముచ్చటించుచుండును అటుపిమ్మట సుగ్రీవాంగదులను
దర్శించుటకై కిష్కింధకేగెదను.

శ్రీరా—ఆ. ఆగుము. వారల సంగతి యెట్లున్నది?

ఆంజ—దేవా! వారలకేమి లోటు?

ఉ. బంధురమైన తారరుమ భార్యలు ప్రక్కను నిల్వ రాజ్య సం
బంధపు కార్యముల్ నెఱుప వాలితనూజుఁడు నీలుఁడాది స
ద్బంధులు రాచకార్యములఁ బాల్గొన మంత్రులరీతి నేలు కి
ష్కింధను సూర్యపుత్రకుఁడు శ్రీరఘురామ పదాబ్జ చిత్తుఁడై

సుగ్రీవునకు దోచనప్పుడు వాయువు విమానముమీఁద విభీష
ణుని దర్శించుటకు లంక కప్పుడప్పుడేగుచుండును.

శ్రీరా—మీకు నాయందెట్లు భక్తికలదో నాకు మీయందట్టి
ప్రేమకలదు చూడుము శ్రీకృష్ణావతారకాలమందు నీయందుంగల
యమిత ప్రేమచేతనే కదా పార్థుని యరదంబుపై కపిధ్వజమేర్పాటు
చేయించితిని.

ఆంజ—చిత్తము. ఆసమరరంగము వీక్షించితిని అందొక
యసంగతి యొనరించితి నందులకై క్షమింపుడు. చేసినపాపము చెప్పిన
నుండదుకదా దేవా?

చ. వడివడి దుస్ససేనుఁ గడుఁ ద్రచ్చి పైకొల్పి తదీయరక్తమున్
గుడగుడఁ ద్రావి ప్రేవులను కుత్తుకయందున జన్నిదంబు ల
ట్లిడుగకఁ దాల్చి దుష్కృత మహాగ్రమె నవ్వుట, ఘోరరూపుఁడై
యెదురుట భీమసేనుఁడు మదాంశలయించుటె కారణంబెగా.

శ్రీకృ—ఆకాలమునందే యాసంగతి నిన్నార్చి కిరీటి కెఱింగించి
యుంటిని. సరే రామ రావణ సంగ్రామము సీత మీఁదుగానే జరి
గినది. భారత సంగ్రామము నీవు కన్నులారా వీక్షించి యుంటివి.
ఈ రెంటిలో నేది మహాసంగ్రామమని వచింపనగును.

ఆంజ—[నవ్వి] దేవా! కురుపాండవ సైన్యమంతయు నరగా
గజ తురగ రథపదాతి బలమంతయు గలిపి పదునెన్మిది యక్షౌహిణులు

అక్షౌహిణి యనగా నిరువదియొక్కవేయి యెనిమిదివందల డెబ్బది రథములు. అన్ని యేనుఁగులు వాటికి మూడింతలు గుఱ్ఱములు అయిదింతలు కాల్బలము కలది. అట్టివి పదునెనిమిది యక్షౌహిణులు అనగా నల్లబకిలకులు. ఇందులోనే రథ గజ తురగపదాదులున్నవి. అంతియే కదా? చూడుడు?

ఉ. భారత యుద్ధమందు కురుపాండవ సైన్యము లెక్కఁజూడగా
భేరి మృదంగముల్ పటహ భీకర వాద్యములన్ బొనర్చుచున్
బోరట క్రిందజిక్కి రుగుఘాటును వెన్కఁని వచ్చి నంత మం
దారయ లేరె? యెట్లగు మహారణ మియ్యది పోరుగా కిలన్

ఇదియొక యన్నదమ్ముల జగడముగాని దారుణరణము కాదు. తామొక్కటి యోచింపుఁడు. భారత వీరులలో ముదుసలులో భీష్మ ద్రోణులును, కుఱ్ఱవాండ్రలో అభిమన్యు ఘటోత్కచుఁడు తక్క శూరులేరి? ఇఁక రామాయణమందంటిరా? అతికాయ మహాకాయ కంపన అకంపన ఖడ్గరోమ వృశ్చికరోమ సర్పరోమ కుంభిని కుంభిహాస్య మహాపార్శ్వాది వీరాధివీరులే గాక స్వర్గాధిపతిని జయించిన యింద్రజిత్తు, ముల్లోకకంటకుఁడగు దశకంఠుడు మహాబలుండగు కుంభకర్ణుఁడు వీరల సంగతి యోచింపుఁడు. వీరిముందు భారత యోధులు, భారత శూరులు భారతవీరులు లెక్కయిటి పత్రిమెయిటి.

శ్రీ రా—నిశ్చయమే వాయుజా నిశ్చయమే. (అని తూలుట అభినయించితిరుగ నిలువంబడెను).

ఆంజ—మహాత్మా! ఏమటుల తూలిరి?

శ్రీ రా—ఓయీ! నేను పచారు చేయుచుండగా నాపాదుక డెక్కకీగువ్వరాయి (అని పాదుక డెక్కతో జూపుచు) తగిలియుండనోపు అందువలన తూలియుంటిని.

ఆంజ—[పరికించి] దేవా! నిశ్చయమే సెలవైనచో నీరాతిని పెకలించివైచెదను.

శ్రీ రా—పోనిమ్ము దానితో మనకేమి పనియున్నది?

ఆంజ—దేవా! దీనిని నిర్లక్ష్యము చేసి యుదాసీనకుండరాదు ఇది యిప్పుడు మిమ్ముల తూలింపఁజేసినట్లుగా ముందు పరిమారమగు దెబ్బకలిగించుటకు గారణభూతమై యుండునగు. మీదాసుఁడీ మాత్రము స్వల్పకార్యమొనర్ప లేడని యెంచక పెకల్చి పాఱవేయుటకు సెలవిండు.

ఉ. వాలమునందు మూర్ధ్ని తలపై భుజ యుగ్మమునం దనేక వేల్
కేలులయందు లక్షలుగ క్రిందగ పర్వత పంక్తి నెత్తుకన్
లీలగ కేరుచున్ నగచు తీవ్రగ గెంతెడు బాహుశాలికిన్
వీలగు గుళ్ళరాయి యొక లెక్కయె మీటక కాలి గోటితోన్

ఇదిగో తాము చూచుచుండగనే యెడమకాలి గోటితో మీటివైచెదను (అని యెడమకాలి గోటి రాతిని మీటించి) అబ్బా! ఎంత దెబ్బ!

శ్రీ రా—(నిలువంబడి హనుమ పాదము వీక్షించి) హనుమా! యిదేమియాశ్చర్యము. బహుచిత్రముగా యున్నదే

ఉ. మజ్జరె! యంచు జేర్కొని అమర్త్యులు వార్ధిని దాటు లంకకీ
వజ్జలు నేల మూనికయి లల్లనమూఁచి సుఖాఁ దాఁటు డా
యజ్జను, నావలోడ్డునకు నర్మిలి దూకెడి కాల మందునన్
ముజ్జగముల్ చలించె మిను ముట్టెను నీపద లంఘనాదమున్.

అట్టి దృఢమైన నీపాదమునకీ గువ్వరాయి, యీబొమ్మరాయి మిట్టింప కదలకుండుటయే కాక పాదము కాలిగోరు బద్దలై నెత్తురు జొబ్బిల్లుచున్నయది. ఇంక నాప్రయత్నము మానుము.

ఆంజ—మహాత్మా! గుడి మ్రింగువానికి యందలి లింగమొక

లెక్క యనుతీరుగా కొండలు చెండువలె నెత్తిన వానికీ గులకరాయి యందెన్నవవంతు— అప్పుడుపట్టు జాతెయుండనోపు. ఈసారి యట్టు లకాదు (అని కూర్చొని) దేవా! శ్రీరామచంద్రా! బొట్టనవ్రేలుచూపి

ఉ. బొట్టన వ్రేలితో నవిమి పూనికతో నొక నెట్టు నెట్టినన్
మిట్టి పడన్వలెక్క పరిగ నిన్నున ముట్టెడి యంత యెత్తు నే
గుట్టలు గుట్ట లిట్టికొన గోటను నెత్తగ నిద్ది లెక్క మీ
రట్టె కనుండి యీగులకరాయి ప్రభావము నాప్రతాపమున్

(అని బొట్టన వ్రేలితో నెట్టి త్రోయ ఘల్లుమని శబ్దమువినఁబడ పావని బొట్టనవ్రేలిని రెండవహస్తముతో బట్టుకొనును]

శ్రీరా—ఇదేమీ? యాధ్వని. రాయియాడినదా యేమి!

ఆంజ—(కొంచెము సిగ్గుతో] అయ్యా? రాయి తూలిపడలేదు గాని బొట్టనవ్రేలి యెముక విరిగి ధ్వనిచ్చినది.

శ్రీరా—అయ్యయో! యిదియేమి పాపమోయి. మహాసముద్రములన్నియును దాటి పిల్లకాల్వలలో దాఁటలేక బడిపోయినట్లు వేనవేలు కొండలను చెండ్లవలె నాడించిన వానికిఁ దుదనొక గువ్వరాయిచే వ్రేలు విఱిగెనన్న నాశ్చర్యముగా నున్నయది ఏమీ! రుధిరము కూడా కారుచున్నదే?

ఆంజ—చిత్తము. సూదిగా యుండుటచే గుచ్చుకొన్నయది. దేవా! మూడవసారి కూడా యత్నించెద. ఇక బ్రహ్మ రుద్రేంద్రాదులువచ్చి యడ్డినను నూడి తీఱవలె. ఇదిగో వాలము. దీనిప్రతాపము మీతెలుంగునది కాదు. అయినను వినఁగోరెద.

సీ. పంక్తికంఠునిముందు భద్రాసనంబయి,
పటుగౌరవము!గొన్న వాలమిద్ది
అలఘులంకాపురి నగ్ని కర్పింపగ,
కోలదివియయైన వాలమిద్ది

సౌమిత్రిమూర్ఛాంద సంజీవికొనితెచ్చి,
వాలిమీచేఁగొన్న వాలమిద్ది
లెక్కలేనసురుల నొక్కచుట్టగఁ జుట్టి,
వార్ధికి విసరిన వాలమిద్ది
తే గీ. జంతుతతికెల్ల భీతిగా సంభ్రమిచ్చి
పరమ సౌందర్యమును గూర్చు వాలమిద్ది
దేవ! యిట్టివాలంబుచే గూవతాలి
నొక్క పెట్టున పెకలించి యుసియొనర్తు.

ఇదేచూడుఁడు (వాలమును గూవతాలికిఁజుట్టపెట్టి) చూచుట యే కాదు యూఁపినదనుకొందు. ఊడుటయే కాదు నా కాలిక్రింద పిండిగా నైనదని భావించుఁడు (లాగుటయభినయించి) హుం. హుం. [అని గుంజి వెల్లకిలబడి మరల లేచును)

శ్రీరా—అయ్యో! పావనీ! అదియేమి? నేలపైఁ బడిపోతివేమి! (సమీపించి) అన్నన్నా! నీవాలము నెత్తుప్రవాహమై చూపరులకు భీతావహముఁ గొల్పుచున్నయది ఆహా! యద్భుత మద్భుతము.

చ. కరములకుఁ బదంబులకుఁ గ్రమ్మర పుచ్చము రోమరాజికిన్
గురుతరమైన శైలతతి కోటులు మేటులు కట్టు కట్టినన్
బరపగ నాకవీధిఁబడి ప్రబ్బుచు కేరుచు నేగినట్టి యా
పరమవజీరు కొక్కయిపెపట్టి పెకల్చుట గూవతాలినిన్

చూడుము నేకూడా యత్నించెద. [అని పాదుకడెక్కటితోఁ దన్నగా నూడి కొద్దిదూరములోఁబడి అందుండి యొక తేజము రాముని కుక్షియందు ప్రవేశించును)

ఆంజ—(నివ్వెరపడి) మహాత్మా! శ్రీరామచంద్రా! ఆగువ్వరాయినుండి వెడలిన మహాతేజము మిగుల నైల్యకాంతికలదై నాకన్నుల మిర్మిట్లుకొల్పి నాకుగల గర్వముసర్వమడంచి వైచినది. ఆతేజమేమిటి

రో, ఆరాయికెట్లు కలిగినదో వచించువఱకు మీపాదారవిందముల నుండి లేచుటలేదు. (అని రాముని పాదములపైఁబడును)

శ్రీరా—వాయుజా! భీతిల్లకుము. లేలెమ్ము (అని లేవనెత్తి) దానిసంగతి వినుము

ఉ. సత్త్వరజోతమంబనెడి సత్త్వమునే పరమాత్మయంచు నా
తత్త్వవిదుల్ వచింతురు యథార్థమె యాపరమాత్మయందునన్
సత్త్వము బ్రహ్మగాఁ రజము శౌరి, తమంబు భవుండెయౌచు మేల్
సాత్త్విక రాజసంబు తమసంబను తేజ గుణంబులెన్నఁడేఁ

అదివిరాట స్వరూపమునందలి రాముఁడెటువంటి యంశకలవాఁడో మహేశుఁడుకూడా యట్టివాఁడేయని యెంచక మున్నొకసారి యస్మన్మహనీయున వరె యపచారంబొనర్చితివి. అది యెప్పుడంటివా!

చ. శశికంఠున్ బరిమార్చుటద్ది ద్విజహత్యాపాపముప్పారగా
నశియింపంగ శివప్రతిష్ఠకయి నిన్నా కాశికిన్ లింగమున్
కృపిచేదెమ్మని పంప నాహదనుకీ వేతెంచ లేకుండినన్
కుశలత్వంబున పన్న లింగమును నేకూర్మిఁ బ్రతిష్ఠింపనే

ఆంజ.—మహాత్మా! ఆసంగతి జ్ఞాపకమున్నది. తాము ప్రతిష్ఠించుటచే రామలింగేశ్వరుఁడనియును, నాపురమునకు రామేశ్వరమనియును నామములు కలిగినవి.

శ్రీరామ—అంత కొన్ని నిమిషంబులకు మహేశ్వరలింగముతో నీవు ప్రవేశించి నాచేఁ బ్రతిష్ఠయయియున్న లింగమునుగని కోపము నొంద నీచే గొనిరాబడిన లింగమును స్థాపింపమనియును దానినిదీసి పారవేయమని కోరితివి. అందుపై నీవే యాలింగమును నూడదీయమనగా నప్పుడు నీకు సాధ్యముగాక గ్రక్కున నీవాలమునే పెకలింప యత్నించి

విఫలమనోరథుఁడవైతివి. ఆవాలముయొక్క రక్తధారచే నప్పటి భూమియంతయు నెఱ్ఱనై నేటివరకు నట్లేయున్నది. తరువాత నీవు కొనివచ్చిన లింగమును బ్రతిష్ఠించి ముందుగా దీనినిఁ బూజించిన పిమ్మట నాచే స్థాపింపఁబడిన లింగమును బూజింపవలెనని వరమిచ్చియుంటిని

ఉ. అప్పుడు నీవొనర్చిన మహాకృతిన్ మదినెంచి,మించి నీ
కిప్పగిదిన్ మహాత్త్వము నొకించుక జూపిన నావజెందివే
గొప్పగ నీశ్వరార్చనము కూడ నొనర్తువు గర్వమింకనే
చొప్పున నీకు తత్ప్రభను జూపెదభేదము నేనె యాతఁడౌ

అతఁడు తమోగుణుఁడగుటచే వానితేజము నీలమైకాలును ఆతేజమె నాలోఁ జొచ్చినది. అది గూవరాయి కాదు. అదియొక మాయలింగము. నేను దానిని పాదుక డెక్కతో దన్నవేలేను నీకుమాత్ర మట్లు కనబఱచితిని.

ఆంజ—మహాత్మా! శంకరుని ప్రభావమే నెఱుంగని వాఁడను గాను.

సీ. శమనంబనగసుఖమమర జేయుటయందు
శక్తికలుగుటచే శంభుఁడయ్యె
శివమనగ శుభంబు చేకూర్పఁగలయట్టి
ప్రవీణంబుకలుఁగుటచే శివుఁడునయ్యె
రుదితంబనఁగ దుఃఖ మడియంటకుండఁగా
బోఁద్రచుభక్తులగాన రుద్రుఁడయ్యె
హరియించి మది పీడ హరుసంబుఁగూర్చుచు
నాశ్రితులను సాఁక హరుఁడనయ్యె

తే. గీ. వాసిగైశ్వర్య యుతుఁడౌట ఈశుఁడయ్యె
ఉగ్రవర్తియై చరియింప నుగ్రుఁడయ్యె

స్థాత కల్పాంతమునఁగూడ స్థాణుఁడయ్యె
దేవతులలో మహాఁడు మహాదేవుఁడయ్యె.

అట్టివానిని నేనెట్లు తిరస్కారభావమును జూపుదును. అమ్మ హనీయునికిమాత్రము తెలియదా! మహాత్మా! మీయిరువురకు భేదమున్నదా.

చ. శివుని స్వరూపమేయగును చెప్పగ విష్ణువు, విష్ణురూపమే
శివుఁడగు, ప్రిబ్బుగా శివుని చిత్తమునందున విష్ణు, వెంచవి
ష్ణువు మనమందునన్ శివుఁడు చూడఁగ నాశివకేశవుల్ మయం
బవ్వట జగంబు, నిర్వరకు వాత్తు నమస్కృతి సల్పనేరికిన్.

కావుననే మహాపురుషులు శివకేశవపరంబయిన భగవంతుఁడు వేలుపుదైవములను శబ్దములను వాడజొచ్చిరి.

రాము—వాయుజా! పశ్చాత్తాపమునొందితివి గాన నీకిక పాపములేదు. నీకిచ్చినవరముప్రకారము రాముపట్టాభిషేకము జూపెట్టెద.

(అని రాముఁడు నిష్క్రమింప మరల యింకొక తెఱలేచును)
(భూమిజ వామపార్శ్వమునందు కూర్చొనియుండ భరతుఁడు ఛత్రము లక్ష్మణశత్రుఘ్నులు చామరములుబట్ట విభీషణ సుగ్రీవాదులు కైవారములు సలుప సప్తమహాఋషులు వేదములు చదువుచుండ రాముఁడు పీఠముమధ్య కానుపించును.)

ఆంజ—జానకిరామా! రాఘవరామా! దశరథరామా! ఎన్ని నాళ్ళకు మరల నీపట్టాభిషేకమును గంటిని. (దోసిలొగ్గి)

తరల. అనఘుఁడవ్యయుఁ డచ్యుతుండ మహానుభావుఁడమేయుఁడా!
ఘనుఁడనంతుఁ డటీతుఁడా! యవికారుఁ డక్షరనిత్యుఁడా

జనకులేశ్వర! ఈశ్వరుండ మహీసుతప్రియ నాయకా
ప్రణతి రాఘవరామ! సుందర రామయాఖ్యని వేలుపా!

(అని నమస్కరించి) హేమాతా! ధరణీజాతా! నీవాక ఆదిశక్తివి ఆదివిరాట్స్వరూపుండగు మూలమచంద్రమూర్తికి నాలివై సీతయను నామముతో భూజాతవై ఖ్యాతిని సంపాదించితివి. తల్లి జగజ్జననీ! నీ చారిత్రమద్భుతము. నీశక్తి యతివిచిత్రము ఏమన?

మాలినీవృత్తము.

శక్తి జగత్తను నాటకశాలకు ప్రాణిచయంబును పాత్రలుగా
యుక్తినిబన్ని సుశక్తినిగూర్చి కుయుక్తులచేననురక్తిని వే
ర్వ్యక్తముగా సలిపాపయిపోరును నల్పడజేసి లయింతువు నీ
శక్తినుతింపగ సుందరరామయి శక్తుఁడు రామునిభక్తుఁడ కాదా
ఓసీతారాములారా! మజ్జననీజనకులారా! నామొఱవినుండు

కవిరాజవిరాజితము.

ధరణిజ! రాఘవ ధాత్రిజరామను నెప్పుడు తోకృటి దైవమునే
స్మరణమెఱుంగక సల్పుచు మీపదసన్నుతుఁడనై యుండె శ్రద్ధగను
త్తర సలిలాబ్ధిని తత్తటమందున తాపసినైమది ధ్యానముతో
సారటినిగొల్చెద సుందరరామయ సుహృదివాసపిశుద్ధిమతుల్

సీత—వాయుజా! నీభక్తికి, నీశక్తికి, నీయుక్తికి, నీవ్యక్తికి, నేరక్తిమైమెచ్చితి! నీకేమివలయునో కోరుకొనుము.

ఆంజ—తల్లీ! నీదయవలన నాకేమిలోటులేదు కాని యొక్కటిమాత్రము ప్రార్థించెద అది యొద్దయంటిరా!

మత్త. సత్యలోకము పాలనంబును సల్పబుద్ధి జనించెనా
చిత్తమా! యిదిగోరుటంచ వచింప మారువచింప [illegible]

భృత్యు కాంక్షను దీర్చుచుండును వేడెదన్ గృహవేల్పు
సత్య సుందర రామయాఖ్యుని సాకువట్టి మహాత్ములన్.

శ్రీరా — ఓయీ! వాయుజా! మనుష్యమాన ప్రకారము కలియుగమునకు నాలుగులక్షల ముప్పదిరెండువేల వత్సరములు దానికి రెట్టింపు ద్వాపరము ప్రమాణము కలిగి మూడురెట్లు త్రేతాయుగమున కాయువు కలిగి నాలుగురెట్లు కృతయుగముయొక్క కాలపరిమితి మొత్తము నలుబదిమూడులక్షల యిరువదిరెండువేల సంవత్సరములు. ఇది బ్రహ్మకొక్క పగలు. ఇట్టికాలమే యాతనికొక రాత్రి ఇట్టి రేయింబవళ్ళు మూడువందలయరువది దినములాతని కొకవత్సరము. అట్టివత్సరములు వేయిగలవి వానికాయువు పరిమితి. ఇటులాతండు వేయిసార్లు పుట్టిగతించిన పిమ్మట నీకు సత్యలోకాధిపత్యము వచ్చును. అప్పుడు నీవు విధాతగతిగా నంతకాలము పరిపాలించెదవు.

సీత — ఓయీ! నీకు సమ్మతమేనా?

ఆంజ — జననీ! కాకేమిటి? అంతవరకు మరల యుత్తర సముద్రతీరమున జపమాచరించుకొనుచుండెద. రాబోవు:—

చ. కలియుగమందు నేనొపలకంటికి గన్పడకుండునట్టి లా
లలితపు నుత్తరాబ్ధికి చోటుంబడుకుండెడి యట్టి మానిసుల్
చెలగుచు నిన్నురంబు దయసేయుడి మోతలకండ్రులార! ఉ
త్తలపడు మీకు మాకు వసు తాపసిల్లు చరియించు దత్తటన్.

సీతారాములు — తథాస్తు తథాస్తు

ఆంజ — జననీజనకులార! మరియొకటి వేడెద.

ఉ. పాయక రామరావణ ప్రభావ దురంబు కరంబు మీరి రా
మాయణ గ్రంథరాజమయి మానవకోటికి పూజనీయమై
శ్రేయము సంపదల్ సిరియు జేకురునట్లు గ్రహించువారికిన్
హాయిగ నిల్చునట్లు కలియంతము దాక వరంబొసంగుడీ.

సీతారాములు — తథాస్తు. తథాస్తు.

ఆంజ — ఓ తల్లిదండ్రులారా! నేనుకూడా యీ భరతఖండమున జన్మించియుంటిని గావున నాకు నాజన్మభూమిపై మిక్కుటముగు కూర్మియుండుట సహజధర్మము ఆకారణమున తాము భారతమాతకీక్రింది విధముగా నాశీర్వదింపగోరెదను.

ఉ. ధారుణి పాడిపంటలకు దానము లక్ష్మికి నాసికైకయిం
పారగ నన్ని చేతిపనులందున ముందుగ నారితేరియే
పౌరుష నవ్యఖండముల సాయము సంపద గోరకుండగా
భారతమాత తాఁబ్రజల వైభవవార్ధిని నోలలార్చుతన్

సీతారాములు — తథాస్తు. తథాస్తు. తథాస్తు

గద్య — ఇది శ్రీమద్వేణుగోపాల చరణారవింద మరంద తుందిలేందిందిరాయమాన మానసోదారై నాపురాన్వయ క్షీరనీరాకర రాకా
సుధాకర బాపనార్యపౌత్ర సోమరాట్సుపుత్ర భారద్వాజ
సగోత్ర పవిత్ర కాత్యాయన సూత్ర విచిత్ర
సుందరాంబా గర్భశుక్తి ముక్తాఫల విభుధ
జన విధేయ సుందరరామయ
నామధేయ ప్రణీతంబైన
గర్వభంగంబను నాటక
రాజంబు సంపూర్ణము.
శ్రీవేణుగోపాలార్పణమస్తు.

రాజమహేంద్రవరమున
దేశబంధుముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.
1929

END OF
TITLE